జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 1 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :198 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:38 । సూర్యాస్తమయం: 6:29 చంద్రోదయం: 5:41 । చంద్రాస్తమయం: 5:07 తిథి: శుద్ధ చతుర్దశి సా. 5:34 వరకు, తదుపరి పౌర్ణమి నక్షత్రం: పూర్వాషాఢ మ. 1:25 వరకు, తదుపరి ఉత్తరాషాఢ యోగం: విష్కంభం రా. 12:53 వరకు, తదుపరి ప్రీతి కరణం: వణిజ సా. 5:34 వరకు, తదుపరి భద్ర

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



## పీవోకేలో పాకిస్థాన్ దమనకాండపై భారత్ సీరియస్

- అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాలని పిలుపు
- పాకిస్థాన్‌ను జవాబుదారీ చేయాలని భారత్ డిమాండ్- పీవోకేలో 40మంది పౌరులు మృతి చెందారన్న భారత్
- మరెంతోమంది గాయపడ్డారని భారత్ ఆందోళన


# నేడే చారిత్రాత్మక క్షణం

- వైభవంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం
- ఉత్తరాంధ్ర ముఖ చిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవం
- తరలివచ్చిన లక్షలాది మంది జనం – 7వేల మంది పోలీసులు భద్రత
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి సుమారు 5 వేల బస్సుల్లో 3 లక్షల మంది సభకు తరలివస్తారని అధికారుల అంచనా



**అమరావతి**

ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు ప్రధాని మోదీ చేతుల మీదుగా కార్యక్రమం జరగనుంది. అంగరంగ వైభవంగా జరగనున్న ఈ వేడుకను వీక్షించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి దాదాపు 3 లక్షల మంది ప్రజలు హాజరుకానున్నట్లు తెలుస్తుంది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. జీఎంఆర్ గ్రూప్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన ఈ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమ - మిగతా3లో



## 'సర్' ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 3న తుది జాబితా విడుదల
- జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ వెల్లడి

**అమరావతి**

రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వివేక్ యాదవ్ ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.16 కోట్ల మంది ఓటర్లలో 3.71 కోట్ల మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించినట్లు తెలిపారు. దీంతో మొత్తం ఓటర్లలో 89.22 శాతం మంది ఈ ప్రక్రియలో పాల్గొన్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు - మిగతా3లో



## "కొంచెమైనా సిగ్గు మిగిలి ఉంటే- అమిత్ షాతో రాజీనామా చేయించండి"

- నీట్ లీకేజీ నిరసనకారులపై మోదీ సర్కార్‌ది కక్షసాధింపు చర్యలు
- మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు

## సరికొత్త శిఖరాలకు భారత్- యూకే వ్యూహాత్మక భాగస్వామ్యం

- ఇరు దేశాల ప్రధానుల ఫోన్ సంభాషణ
- బ్రిటన్ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆండీ బర్న్‌హామ్‌తో ఫోన్‌లో మాట్లాడిన భారత ప్రధాని మోదీ
- ఇరు దేశాల మధ్య ఈ నెలలోనే అమల్లోకి వచ్చిన చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- వ్యాపారాలు, కార్మికులు, వినియోగదారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది





## ప్రభుత్వ వైఫల్యాలను, తప్పులను
# ఆధారాలతో తిప్పికొట్టండి



- 'అసభ్య పదజాలం, మార్ఫింగ్ కంటెంట్‌కు తావివ్వకూడదు
- ప్రభుత్వ వైఫల్యాలను, తప్పులను ఆధారాలతో తిప్పికొట్టండి
- గ్రామస్థాయి నుంచి సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలి
- అక్రమ కేసులు, వేధింపులన్నీ 'డిజిటల్ డైరీ' లో నమోదు చేయాలి
- ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.

**తాడేపల్లి**

ప్రభుత్వ వైఫల్యాలను, తప్పులను ఆధారాలతో తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. ఇందుకోసం సోషల్ మీడియాను గ్రామస్థాయి నుంచి విస్తృతంగా వాడుకోవాలన్నారు. శుక్రవారం, జూలై 31వ తేదీ తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోషల్ మీడియా విభాగం సమావేశం నిర్వహించారు సజ్జల. దీనికి రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ, నగర అధ్యక్షులు హాజరయ్యారు. - మిగతా3లో



ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో
## తగ్గనున్న వర్షాలు

- దక్షిణాదిలో 125 ఏళ్లలో లేనంతగా పెరిగిన రాత్రి ఉష్ణోగ్రతలు!
- దేశంలో మలిదశ రుతుపవన వర్షాలు సాధారణం కంటే తక్కువే
- వాతావరణ శాఖ అంచనా
- "ఆగస్టు–సెప్టెంబర్ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు

## ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు
# సిద్ధంగా ఉంది

- మోదీజీ మీరాక కోసం ఎదురుచూస్తున్నాం'
- సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు
- భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ఉత్తరాంధ్ర సర్వం సిద్ధం
- ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలుకుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో ప్రత్యేక సందేశం



**అమరావతి**

రాష్ట్రాభివృద్ధి ప్రయాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. దీన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "రేపు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నాం. ఇది దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక మైలురాయి" అని తెలిపారు. ప్రధాని పోస్ట్‌ను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. "ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది. మోదీజీ మీ రాక కోసం ఎదురు చూస్తున్నాం" అని సీఎం పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త ఊపిరి లభిస్తుందని పెట్టుబడులు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు - మిగతా3లో




## పీఎం కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు

- రూ.4.51లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి రూ.3.15 లక్షల కోట్లు కేటాయింపు
- ఖేలో ఇండియా, జాతీయ క్రీడా ఫెడరేషన్ పథకానికి రూ.36,441 కోట్లు
- 'పీఎం కిసాన్' పథకం ద్వారా ఇప్పటివరకు 23 విడతల్లో మొత్తం 4.47 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సహాయం

# సరికొత్త శిఖరాలకు భారత్- యూకే వ్యూహాత్మక భాగస్వామ్యం

భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. బ్రిటన్ నూతన ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆండీ బర్న్‌హామ్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్?లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఇటీవల అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే వాణిజ్య, పెట్టుబడి అవకాశాలను సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని ఇరువురు నేతలు నిశ్చయించారు. భారత్- యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాల ప్రధానులు అంగీకరించారు. ఇందులో భాగంగా పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని నిర్ణయించారు ఇరు దేశాల మధ్య ఈ నెలలోనే అమల్లోకి వచ్చిన చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వ్యాపారాలు, కార్మికులు, వినియోగదారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని బ్రిటన్ ప్రధాని బర్న్‌హామ్ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా లభించే వాణిజ్య, పెట్టుబడి ప్రయోజనాలను ఉమ్మడి శ్రేయస్సు కోసం పూర్తిగా వాడుకుంటామని మోదీ స్పష్టం చేశారు. అహ్మదాబాద్ టూ మాంచెస్టర్ 'విజన్ 2035' యూకే ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం, ఈ సంభాషణలో ఆండీ బర్న్‌హామ్ బ్రిటన్‌లోని భారతీయ సమాజం అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. ఈ క్రమంలో స్పందించిన ప్రధాని మోదీ, బర్న్‌హామ్ స్వస్థలమైన మాంచెస్టర్, గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాల మధ్య ఉన్న చారిత్రక పోలికను గుర్తు చేశారు. అహ్మదాబాద్‌ను మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా అభివర్ణించారు.





'యూకే- ఇండియా విజన్ 2035' ఫ్రేమ్‌వర్క్ ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్తామని బ్రిటన్ ప్రధాని బర్న్‌హామ్ అన్నారు. 'యూకే- ఇండియా టెక్నాలజీ సెక్యూరిటీ ఇనిషియేటివ్'కు తన పూర్తి మద్దతు ఉంటుందని బ్రిటన్ ప్రధాని ప్రకటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై ఇరు దేశాలు కలిసి పనిచేయనున్నాయని అన్నారు. ఈ క్రమంలోనే పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులపై ఇరు నేతలు చర్చించారు. అక్కడ ఉద్రిక్తతలను తగ్గించడానికి 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' జలసంధిని తిరిగి ప్రారంభించడానికి కలిసికట్టుగా దౌత్యపరమైన కృషి చేయాలని అంగీకారానికి వచ్చారు.

**బ్రిటన్ ప్రధానికి మోదీ అభినందనలు**

మరోవైపు బ్రిటన్ నూతన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన ఆండీ బర్న్‌హామ్‌కు ప్రధాని మోదీ మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన పదవీకాలం విజయవంతం కావాలని మోదీ ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధానమంత్రి మోదీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. బ్రిటన్ ప్రధానితో మాట్లాడటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

# పీఎం కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు

దేశ సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి ఉద్దేశించిన పలు కీలక ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన దాదాపు రూ.4.51 లక్షల కోట్ల భారీ వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు కేంద్ర మంత్రిమండలి పచ్చజెండా ఊపింది. దేశంలోని రైతులకు నిరంతర ఆర్థిక భరోసా కల్పించే పీఎం-కిసాన్ పథకాన్ని 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు మరో ఐదేళ్ల పాటు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.3,15,614 కోట్ల నిధులను కేటాయించినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

**రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం**

2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఈ కేంద్ర ప్రాయోజిత పథకం కింద అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.6000 ఆర్థిక సహాయం అందుతోంది. ఈ నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో ప్రతి నాలుగు నెలలకొకసారి రూ.2000 చొప్పున మొత్తం జమ చేస్తున్నారు. 'పీఎం కిసాన్' పథకం ద్వారా ఇప్పటివరకు 23 విడతల్లో మొత్తం 4.47 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయాన్ని అందించింది. ఈ పథకం అమలుపై నీతి ఆయోగ్ జరిపిన అధ్యయనంలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. దాదాపు 92 శాతం మంది లబ్ధిదారులు ఈ నగదును నేరుగా వ్యవసాయ పెట్టుబడుల కోసమే వినియోగిస్తున్నారని, తద్వారా 85 శాతం



మంది రైతుల వ్యవసాయ ఆదాయం మెరుగుపడటమే కాకుండా అప్పుల కోసం ఇతరులపై ఆధారపడటం కూడా తగ్గిందని నివేదిక స్పష్టం చేసింది.

**ఇంధన రంగాన్ని ప్రోత్సహించేందుకు 'సూర్య సరోవర్ యోజన'**

పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు రూ.5,070 కోట్లతో 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన'కు కేబినెట్ ఆమోదం తెలిపింది. జలాశయాలు, పారిశ్రామిక చెరువులపై సోలార్ ప్లాంట్ల నిర్మాణమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించారు. ప్రస్తుతం ఉన్న 700 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ సామర్థ్యాన్ని 5,000 మెగావాట్లకు పెంచనున్నారు. 10,000 మెగావాట్ల సామర్థ్యంతో ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నారు. 2026-27 నుంచి 2030-31 వరకు ప్రాజెక్టులను అమలులోకి తీసుకురానుండగా, 2032-33 వరకు కేంద్రం ఆర్థిక సహకారం అందించనుంది. ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల అధ్యయనానికి ఒక్కో ప్రాజెక్టుకు 50 లక్షల వరకు, అలాగే నిర్మాణ దశలో ప్రతి మెగావాట్‌కు కోటి చొప్పున కేంద్రం ఆర్థిక సహాయం చేయనుంది. ఈ పథకం ద్వారా ఏటా సుమారు కోటి టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గనున్నాయి. దాదాపు 16,000 నుంచి 17,000 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించడమే కాకుండా దేశీయ సోలార్, బ్యాటరీ తయారీ రంగానికి భారీ ఊతం లభించనుంది.

సముద్ర వనరుల పరిశోధన, వినియోగం దిశగా చేపడుతున్న రూ.84,084 కోట్ల విలువైన 'సముద్ర మంథన్' ప్రాజెక్టును కేంద్ర కేబినెట్ ఆమోదించింది. క్రీడారంగాన్ని ప్రోత్సహించడానికి ఖేలో ఇండియా, జాతీయ క్రీడా ఫెడరేషన్ పథకానికి రూ.36, 441 కోట్లు మంజూరు చేశారు. రవాణా మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు ట్విన్ ట్యూబ్ సొరంగాల నిర్మాణాలకు గాను రూ.9,779 కోట్లు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. కాగా, పీఎం కిసాన్? పథకం పొడిగింపు వల్ల వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టే రైతులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం అభిప్రాయపడింది. అలాగే, ఉత్పాదకత మెరుగుపడుతుందని, వ్యవసాయ సంబంధిత నష్టాలను తగ్గించడంలో, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇది సహాయపడుతుందని తెలిపింది. ఈ పథకం ద్వారా, అర్హులైన రైతు కుటుంబాలకు 'డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్' (ఐడీ) విధానం ద్వారా సకాలంలో నిధులు అందుతాయని పేర్కొంది.

# "కొంచెమైనా సిగ్గు మిగిలి ఉంటే- అమిత్ షాతో రాజీనామా చేయించండి"

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థులపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తూ, వారిని బలవంతంగా నిర్బంధిస్తూ, మోదీ సర్కార్ విద్యార్థులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. దీనికి కారణమైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేత రాజీనామా చేయించాలని ఆయన ప్రధాని మోదీని డిమాండ్ చేశారు. తమపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదనే నిబంధనపైనే యువత తమ ఆందోళనను విరమించుకున్నారని, కానీ ఇప్పుడు మోదీ సర్కార్ తన మాట తప్పిందని ఖర్గే విమర్శించారు.

జులై 20న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు, నిరసనకారులు సంసద్ ఛలో మార్చ్ చేశారు. అప్పుడు నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగింది. దీంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. బాష్పవాయువు ప్రయోగించారు. దీనితో ఇరువైపులా చాలా మందికి గాయాలయ్యాయి. దీనిని ఖర్గే ప్రస్తవిస్తూ, ఎక్స్ వేదికగా ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. "నరేంద్ర మోదీ, 10 రోజుల క్రితం మీ ప్రభుత్వం లాఠీలు, బెత్తాలు, పెల్లెట్ గన్?లను ఉపయోగించి యువతపై విరుచుకుపడింది. ఇప్పుడు విద్యార్థులు తమ నిరసనలు విరమించుకున్నారు. అయినా మీరు వారిపై ఎఫ్?ఐఆర్?లు నమోదు చేస్తూ, బలవంతంగా నిర్బంధిస్తూ కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి తమపై ఎలాంటి చర్యలు తీసుకోరనే షరతుపైనే యువత ఉద్యమాన్ని విరమించారు. కానీ మీ ప్రభుత్వాలు ఇచ్చిన మాటను తప్పాయి. యువతకు చెందిన సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేస్తున్నారు. యువతుల వ్యక్తిగత వివరాలను ఇంటర్నెట్?లో లీక్ చేస్తూ వేధిస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కనీసం పార్లమెంట్?లో అడుగు పెట్టలేదు. జవాబుదారీతనం లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఇదంతా వారి అహంకారాన్ని సూచిస్తోంది. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, మీ ఇమేజ్?ను కాపాడుకోవడానికి చేసే ఇలాంటి తంత్రాలు ఇకపై సాగవు. యువత మీ నిజస్వరూపాన్ని చూశారు. కొంచెమైనా సిగ్గు మిగిలి ఉంటే, వెంటనే అమిత్? షా చేత



రాజీనామా చేయించండి."

**మోదీ రీల్స్ చేయడంలో బీజీగా ఉన్నారు!**

మరోవైపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ప్రధాని మోదీపై తనదైన రీతిలో సెటైర్లు వేశారు. "ఓ వైపు ప్రధాని మోదీ రీల్స్ చేయడంలో బిజీగా ఉంటే, మరోవైపు పేపర్ లీక్ అయ్యింది" అని ఎద్దేవా చేశారు.

"ప్రధాని మోదీ రీల్స్-మేకింగ్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంలో నిరంతరం బిజీగా ఉన్నారు. మోదీ ప్రభుత్వం ఫాస్ట్? ట్రాక్ కోర్టులకు సంబంధించిన కండితుడుపు చట్టాన్ని పార్లమెంట్?లో ఆమోదించింది. ఈ తరుణంలోనే దేశంలో మరో పేపర్ లీక్ వార్త వెలుగులోకి వచ్చింది. ఈసారి మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్వరాష్ట్రమైన ఒడిశాలో ఈ ఘటన జరిగింది. జులై 27న ఒడిశా యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్?కి చెందన పీజీ పరీక్ష జరుగుతుండగానే, దానికి సంబంధించిన ప్రశ్నాపత్రం వాట్సాప్?లో సర్క్యులేట్ అయినట్లు తేలింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ తన స్థిరమైన వైఖరిని స్పష్టం చేసింది. 2024లో అయినా లేదా ఇప్పుడు 2026లో అయినా కాంగ్రెస్ వాదన ఒక్కటే. కేవలం పేపర్ లీకేజీలకు కఠినమైన శిక్షలను చట్టబద్ధం చేయడం, కోర్టులను ఫాస్ట్? ట్రాక్? కోర్టులుగా ప్రకటించడం ఇక ఎంత మాత్రం సరిపోదు. మన విద్యావ్యవస్థలో పేరుకుపోయిన వ్యాపార ధోరణి, అవినీతిపై మనం మరింత విస్తృతమైన, నిజాయితీతో కూడిన చర్చ జరపాల్సిన అవసరం ఉంది. దేశంలో జరిగిన విద్యార్థి ఉద్యమం అసలు ఆశయం కూడా ఇదే. మోదీ ప్రభుత్వం ఈ ఆశయాన్ని కచ్చితంగా గౌరవించాలి" అని జైరాం రమేశ్ అన్నారు.

## పీవోకేలో పాకిస్థాన్ దమనకాండపై భారత్ సీరియస్

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో పాక్ సాగిస్తున్న దారుణాలపై విదేశాంగ శాఖ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పీవోకేలో జరుగుతున్న దారుణాలపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించి, పాకిస్థాన్‌ను జవాబుదారీ చేయాలని భారత్ డిమాండ్ చేసింది. పీవోకేలో శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపుతోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఆరోపించారు. పాక్ సైన్యం అణిచివేత చర్యల కారణంగా పీవోకేలో ఇప్పటికే 40మందికిపైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది తీవ్రంగా గాయపడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న పౌరులను పాక్ రక్షణ మంత్రి 'శత్రువులు'గా ముద్రవేయడం, అమాయక ప్రజలపై పాక్ యంత్రాంగానికి ఎంత చిన్నచూపు ఉందో బట్టబయలైందని రణధీర్ జైశ్వాల్ విమర్శించారు. పాకిస్థాన్ యంత్రాంగం ద్వారా శిక్షణ, నిధులు, ఆయుధాలు పొందిన ముజాహిద్దీన్లు ఇప్పుడు తమకే ఎదురుతిరుగుతున్నారని పాక్ ప్రధాని రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు అంగీకరించారని ఆయన చెప్పారు. "మీరు, మనమందరం చూసినట్లుగా పాకిస్థానీ ప్రభుత్వం పీఓకేలో శాంతియుత పౌరులపై క్రూరమైన బలప్రయోగాన్ని కొనసాగిస్తోంది. ఈ అణచివేత కారణంగా 40 మందికి పైగా అమాయక ప్రజలు మరణించారు. ఇంకా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. నిరసన చేస్తున్న పౌరులను పాక్? రక్షణ మంత్రి శత్రువులుగా ముద్ర వేసినప్పుడు, పీఓకేలోని అమాయక ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న సంపూర్ణ ధిక్కారం బట్టబయలైంది." అని జైస్వాల్ అన్నారు.

పీఓకేలో నిర్వహిస్తున్న ఎన్నికలు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించడాన్ని ప్రతిబింబిస్తున్నాయని వీజూూ ప్రతినిధి రణ్?ధీర్ జైస్వాల్? అన్నారు. అణచివేతను ఎదుర్కొంటున్న వారు ఈ హింసపై స్వతంత్ర అంతర్జాతీయ విచారణ కోరారని గుర్తు చేశారు. "అక్కడ నిర్వహించే ఎన్నికలు పాకిస్థాన్ ప్రభుత్వానికి అవమానకరమైన తిరస్కారంగా నిలుస్తున్నాయి. హింసాత్మక పాలనను ఎదుర్కొంటున్న ప్రజలు, అంతర్జాతీయ సంస్థలను విచారణ కోసం అభ్యర్థించారు. ఈ చట్టవిరుద్ధమైన హత్యలపై స్వతంత్ర దర్యాప్తు జరగాలి. పాకిస్థాన్ చర్యలను అంతర్జాతీయ సమాజం నిశితంగా పరిశీలించి, దాని దురాగతాలకు జవాబుదారీగా నిలబెట్టాలని మేము కోరాము." అని ఆయన అన్నారు.

పాకిస్థాన్ ప్రభుత్వం ప్రేరేపిత ఉగ్రవాదంపై అక్కడి ప్రధానమంత్రి రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు రాణా సనావుల్లా ఇటీవల చేసిన వ్యాఖ్యలపైనా రణ్?ధీర్? జైస్వాల్? స్పందించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు పాక్ గతంలో ముజాహిదీన్లకు శిక్షణ ఇచ్చి, ఆయుధాలు సమకూర్చిందని జైస్వాల్ అన్నారు. వారే ఇప్పుడు తమ తుపాకులను సొంతం దేశంపై గురిపెట్టారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. హింస పేట్రేగిపోవడంతో అంతర్జాతీయ సంస్థలు స్వతంత్ర దర్యాప్తు చేయాలని అక్కడి ప్రజలే కోరుకుంటున్నారని చెప్పారు. "పాకిస్థాన్ ప్రభుత్వం శిక్షణ ఇచ్చి, నిధులు సమకూర్చి, ఆయుధాలు ఇచ్చి భారతదేశానికి పంపిన ముజాహిదీన్‌లే ఇప్పుడు తమ తుపాకులను దేశం వైపే తిప్పుకుని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారారు. ఈ విషయాన్ని పాక్? ప్రధానమంత్రి రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు బహిరంగంగానే అంగీకరించారు." అని వీజూూ ప్రతినిధి అన్నారు. అంతకుముందు జియో న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన సనావుల్లా, పీఓకేలోని నిరసనకారులు ఒకప్పుడు తాము ముజాహిదీన్‌లుగా శిక్షణ ఇచ్చిన వారేనని అన్నారు. వారిని పోరాడటానికి పంపామని, కానీ ఈ రోజు వారు మా మెడలకు చుట్టుకున్నారని అంగీకరించారు.

పాకిస్థాన్? ఆక్రమిత కశ్మీర్?లోని ప్రజలు విస్తృతమైన ఎన్నికల అవకతవకలపై ఫిర్యాదు చేస్తున్నారు. రిగ్గింగ్, రాజకీయ జోక్యం, ప్రజాస్వామ్య హక్కులను క్రమపద్ధతిలో అణచివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో క్షీణిస్తున్న మానవ హక్కుల పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సమాజం తక్షణమే జోక్యం చేసుకోవాలని యునైటెడ్ కాశ్మీర్ పీపుల్స్ నేషనల్ పార్టీ (ఖఖూచీూ) కూడా పిలుపునిచ్చింది. యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్విట్జర్లాండ్, స్వీడన్, నార్వే, రష్యా, చైనా, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, ప్రపంచ మీడియాకు ఖఖూచీూ విజ్ఞప్తి చేసింది. జీవన వ్యయాలు పెరగడం, పరిపాలనపరమైన సమస్యలు, మైనార్టీలపై రాజకీయ వివక్ష తదితర అంశాలకు నిరసనగా గత నెల నుంచి పీవోకేలో ఆందోళనలు మిన్నంటుతున్న సంగతి తెలిసిదే. ది జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) దీనికి నాయకత్వం వహిస్తోంది.

## ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తగ్గనున్న వర్షాలు



రైతులు పంటలు వేసే వేళ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుక్రవారం తన నెలవారీ అంచనాలు వెల్లడించింది. మలిదశ రుతుపవన వర్షాలు సాధారణంగా కంటే తక్కువగా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అంటే ఆగస్టు, సెప్టెంబర్? వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదువుతుందని అంచనా వేసింది. ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో దేశవ్యాప్త వర్షపాతం దీర్ఘకాలిక సగటు (ఎల్పీఏ)లో 94 శాతం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఒక నెల లేదా సీజన్‌లో నమోదైన వర్షపాతాన్ని, సాధారణంగా 30 నుంచి 50 సంవత్సరాల సుదీర్ఘ కాలానికి సగటుగా లెక్కించడాన్ని ఎల్‌పీఏ అంటారు. 1971 నుంచి 2020 వరకు చారిత్రక డేటా ప్రకారం, ఆగస్టు-సెప్టెంబర్ కాలానికి దేశవ్యాప్త సగటు వర్షపాతం (ఎల్?పీఏ) 422.8 మి.మీ.గా ఉంది.

**ప్రాంతాలవారీగా ప్రభావం ఎలా ఉంటుందంటే?**

వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర మాట్లాడుతూ, "ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతుంది. అయితే దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, మధ్య భారతదేశం, వాయువ్య భారతదేశంలోని ఉత్తర ప్రాంతాలు, తూర్పు, ఈశాన్య భారతదేశాల్లో మాత్రం సాధారణం నుంచి సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉంది" అని తెలిపారు.

అయితే, దేశవ్యాప్తంగా ఆగస్టు నెలలో కూడా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. 1971-2020 గణాంకాల ప్రకారం, ఆగస్టు నెలలో దేశంలో వర్షపాతం స్రూూ 254.9 మి.మీ.గా ఉంది. ప్రస్తుతం, జూన్, జులై నెలల మధ్య కాలానికి సంబంధించి 13 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్ నెలాఖరు నాటికి ఈ లోటు 35.4 శాతంగా ఉండేది. అయితే, జులైలో మంచి వర్షపాతం నమోదవ్వడం కారణంగా ఈ వర్షపాత లోటు తగ్గిందని డాక్టర్ మహాపాత్ర తెలిపారు. "జులై నెల సాధారణ సగటు వర్షపాతం 280.5 మి.మీ కాగా, ఈ ఏడాది దేశంలో 283.3 మి.మీ వర్షపాతం నమోదైంది. అయితే, దీనికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. బంగాళాఖాతంలో నాలుగు అల్పపీడన వ్యవస్థలు ఏర్పడ్డాయి. వాటిలో రెండు తీవ్రతరం చెంది వాయుగుండాలుగా మారాయి" అని ఆయన పేర్కొన్నారు. జులై మొదటి వారంలో గాలి, మేఘాల కదలికల వ్యవస్థ (వీజీూ) భారతదేశానికి అనుకూలమైన దశలో ఉండటం వల్ల దక్షిణ భారతం మీదుగా రుతుపవన మేఘాలు ఉత్తరం వైపు విస్తరించి భారీ వర్షాలు పడ్డాయి. అయితే జులై చివరి భాగంలో ఇది ప్రతికూలంగా మారింది. కాగా, భారత వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత ఐదేళ్లలో అత్యధిక సంఖ్యలో 'అత్యంత భారీ వర్షపాత' సంఘటనలు (204.5 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం) కూడా ఈ జులైలోనే నమోదయ్యాయి. ఇవి ప్రధానంగా ఒడిశా, గుజరాత్, మహారాష్ట్రల్లో కేంద్రీకృతమై ఉన్నాయని డాక్టర్ మహాపాత్ర పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా చూస్తే ఈ ఏడాది జులైలో సాధారణం కంటే కొంచెం ఎక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతంలో మాత్రం 1901 తర్వాత లోటు వర్షపాతం నమోదైంది.

**ఆ రాష్ట్రాల్లో భారీ వర్షాలు**

ఇదిలా ఉండగా, కేరళ, అసోం, అరుణాచల్ ప్రదేశ్, ఇతర ఈశాన్య రాష్ట్రాలతో సహా దేశంలోని పలు ప్రాంతాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములతో కూడిన వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రుతుపవన కాలంలో పలు రాష్ట్రాలు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాలతో సతమతమవుతున్న తరుణంలో ఈ తాజా హెచ్చరికలు వెలువడ్డాయి.

# కోతులగుట్ట సహకార సంఘానికి రైతు ఉత్పత్తిదారుల సంస్థగా గుర్తింపు





**అధికారుల సందర్శనలో రైతులకు శుభవార్త**
**సంఘానికి కేంద్ర, రాష్ట్ర స్థాయి నిధులు అందనున్నట్లు వెల్లడి**
**వ్యవసాయ అవసరాలకు నిధులను వినియోగించి రైతులు లబ్ధి పొందాలని సూచనకొత్త సభ్యత్వ నమోదు చేపట్టాలని**
**రైతులకు పిలుపు**

**కూనవరం, జూలై 31: ప్రజా జ్యోతి** కూనవరం మండలం కోతులగుట్ట సహకార సంఘాన్ని ఈరోజు ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కోతులగుట్ట సహకార సంఘం రైతు ఉత్పత్తి దారుల సంస్థగా ఎంపికైందని తెలిపారు.ఈ గుర్తింపుతో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ద్వారా నిధులు అందనున్నాయని వెల్లడించారు. సంఘ పాలకవర్గం, సభ్యులు కలిసి ఈ నిధులను రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాల కొనుగోలుకు వినియోగించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని, తద్వారా రైతులందరూ ప్రయోజనం పొందాలని ఆకాంక్షించారు. అదే విధంగా మరింత మంది రైతులను సంఘ సభ్యులుగా చేర్చుకోవాలని సూచించారు. సభ్యత్వం పొందిన రైతులకు సంఘం ద్వారా అందించే వివిధ సౌకర్యాలు, సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సభ్యత్వం పొందాలనుకునే రైతులు ఆధార్ కార్డు, ఒక పాస్‌పోర్టు పరిమాణ ఫొటోతో పాటు సభ్యత్వ రుసుము చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తోటకూరి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ నోముల సత్యనారాయణ, శీలం సత్యం, సంఘ ప్రధాన కార్యనిర్వాహక అధికారి శివ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏడవల్లి భాస్కర్‌రావు, సీనియర్ నాయకులు పోడియం అప్పారావు, భారతీయ జనతా పార్టీ నాయకులు నోముల రామారావు, రేపాక కన్నారావు, మండలంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలి- ఏపీడబ్ల్యూజేఎఫ్

**బనగానపల్లె, :జూలై =31 ప్రజాజ్యోతి** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ జి. మద్దయ్య యాదవ్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డి లు డిమాండ్ చేశారు. బుధవారం బనగానపల్లె పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయ ఎఓ శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులందరికీ పింఛన్ ఇవ్వాలన్నారు . జర్నలిస్టులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి కార్మిక భీమాను వర్తింపజేయాలన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. మీడియా అకాడమిక్ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సూర్య రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి, సూర్య నరసింహారెడ్డి, టీవీ9 జవహార్, ట్రెజరర్ అవుకు శ్రీనివాసులు, బనగానపల్లె మండల గౌరవ అధ్యక్షులు రఘురామిరెడ్డి, అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్య దర్శి బాల చెన్నయ్య, ఉపాధ్యక్షులు నేను సైతం మధు, కార్యదర్శి సూర్య రాజేష్, సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు అవుకు జీవి సుబ్రహ్మణ్యం, రాజ్ న్యూస్ వేణుగోపాల్ రెడ్డి,నగేష్, సంజామల సూర్య నాగేంద్ర ,రఫీ, మనోహర్, హంస వాయిస్ రమణ గౌడ్, కుమారస్వామి,బాలయ్య, దస్తగిరి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.



# జనతా వారధి కార్యక్రమానికి విశేష స్పందన

**ప్రజల గడపకు బీజేపీ -- ప్రజా సమస్యల పరిష్కారమే మా సంకల్పం- దేశాయ్ గురజారావు**

**ఎమ్మిగనూరు, జులై 31(ప్రజా జ్యోతి):** నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జనతా వారధి కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని బిజెపి నాయకులకు దేశ ఎగురు రాజారావు అన్నారు.రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఆలాగే కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ గారి ఆదేశాల మేరకు, భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి మరియు జనతా వారధి జిల్లా కో కన్వినర్ గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, వినతులను అందజేశారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని స్వీకరించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణ మొదటి దళిత మహిళ అడ్వకేట్ మాల మహేశ్వరి తమ వార్డు సమస్యలను వినతి పత్రం ద్వారా సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిఎల్ నారాయణ, ఎమ్మిగనూరు టౌన్ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పద్మావతి, అడ్వకేట్ మాల మహేశ్వరి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు లోకేష్, కడివెల్ల సీనియర్ నాయకులు విజయ మోహన్, నందవరం మండలం మాజీ ఉపాధ్యక్షులు రామలింగడు, నందవరం మండలం ఎస్సీ మోర్చా అధ్య క్షులు కల్లెల్ శివ, మైనార్టీ మోర్చా అధ్యక్షులు అబ్దుల్, యువ నాయకులు కేశవ్, రంగన్న మరియు బిజెపి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది -- డాక్టర్ మాచాని సోమనాథ్

**ఎమ్మిగనూరు, జూలై 31 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది అని రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మాచాని సోమనాథ్ అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాల్లో శుక్రవారం పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముందు పద్మశ్రీ మాచాని సోమప్ప, మాచాని రామన్న చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచాని సోమనాథ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ప్రతి ఏటా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పాఠ్యపుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఎమ్మిగనూరు పట్టణం, పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 2,000 మంది పదో తరగతి విద్యార్థులకు రూ.30 లక్షల విలువైన పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.విద్యే విజయానికి మార్గమని, నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచి వారి విద్యాభివృద్ధికి తోడ్ప డటమే ట్రస్ట్ లక్ష్యమన్నారు. ఈ చిన్న సహాయం విద్యార్థుల జీవితాల్లో పెద్ద మార్పుకు నాంది కావాలని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకుని సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు తారకేశ్వర, విద్యార్థులు పాఠశాల హెడ్మాస్టర్లు, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థిని ఆత్మహత్య యత్నం



**నంద్యాల:జులై=31(ప్రజాజ్యోతి**నంద్యాలజిల్లా కేంద్రంలోన్. ఎస్ పి కార్యాలయం ఎదుట ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని వాస్మోల్ తాగి ఆత్మహత్య యత్నం ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని వార్డెన్, సిబ్బంది నిర్లక్ష్యమే ప్రధాన కారణం అంటున్న విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థుల రక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నంద్యాల బాలికల ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ రాజేశ్వరి భాయిని సస్పెండ్ చేయాలి విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలను తప్పుదోవ పట్టిస్తున్నారు వార్డెన్,సిబ్బంది. సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నేతలు.

## ముక్కుబడితీర్చుకున్న శ్రీమతి బిసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె:జులై=31(ప్రజాజ్యోతి**బనగానపల్లె మండలం నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ వారి శాకాంబరీ మహోత్సవాల్లో భాగంగా, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం నుండి చీర--సారెను మేళతాళాల నడుమ సమర్పించి, అమ్మ వారికి కుంకుమార్చనతో ప్రత్యేకపూజలు నిర్వ హించి మొక్కులు తీర్చుకున్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి.

## ఎమ్మెల్యే బీవీ చొరవతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



నందవరం జులై 31(ప్ర జాజ్యోతి): మండ లం రిధి లో ని ఇబ్రహీం పూరం గ్రామంలో ఇటీవ ల పర్య టించిన ఎమ్మిగ నూరు ఎమ్మెల్యే బీవీ జయనా గేశ్వర్ రెడ్డి దృష్టికి ఎస్సీ కాలనీ ప్రజలు డ్రైనేజీ సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే చొరవతో ఈరోజు డ్రైనేజీ పనులు చేపట్టారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసు కున్న ఎమ్మెల్యేకు ఎస్సీ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి గ్రామ నాయకులు శంకరమ్మ, గణేష్, చిన్న నరసిం హులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం
# తీసుకురావాలి: ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

**ఎమ్మిగనూరు జులై 31(ప్రజా జ్యోతి):** జర్నలిస్టుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా శుక్రవారం ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు తహశీల్దార్ కార్యాలయం లో అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీడబాల్యూ జే ఎఫ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గిబ్సన్, తాలూకా అధ్యక్షులు ఎస్ కే షబ్బీర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,వృద్ధాప్య జర్నలిస్టులకు పెన్షన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు జరిగిన వెంటనే స్పందించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మార్చి నెలలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో ప్రభుత్వం, సమాచార శాఖ మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అన్ని డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్య క్షులు,గిబ్సన్,దేవేంద్ర మూర్తి, తాలూకా అధ్యక్షులు ఎస్ కే.షబ్బీర్ ఉపాఅధ్యక్షులు ఎరుకల వెంకటేష్,సెక్రటరీ నాగరాజు నాయుడు శంకర్,ఖలిల్,రాజు విజయ,సోహెల్, సునీల్, రహీ మాన్,మోష,సురేంద్ర లక్ష్మన్న,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.




## వరద నిర్వహణపై అన్ని శాఖలు అప్రమత్తంగా
# ఉండాలి: జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**చింతూరు జూలై 31ప్రజాజ్యోతి** శబరి--గోదావరి నదుల్లో నీటి మట్టాలు పెరుగుతున్న నేపథ్యంలో చింతూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని శాఖలు ముందస్తు చర్యలతో పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం క్షేత్ర స్థాయిలో గోదావరి వరదలు హెచ్చరిక నేపథ్యంలో , క్షేత్ర స్థాయిలో జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలు, ఏర్పాట్ల ను ప్రత్యక్షంగా పరిశీలించారు. 2026 ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రకారం శాఖల వారీగా బాధ్యతలను స్పష్టంగా కేటాయించినట్లు , అందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేయాలనీ తెలిపారు. రెవెన్యూ శాఖను వరద నిర్వహణకు నోడల్ శాఖగా నియమించి, 24 గంటల కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రమాదగ్రస్త గ్రామాల గుర్తింపు, ప్రజల తరలింపు, రిలీఫ్ షెల్టర్ల ఏర్పాటు, త్రాగునీరు, ఆహారం, నిత్యావసరాల సరఫరా వంటి అంశాలను ప్రాధాన్యతగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసు, మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖలు రక్షణ చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైఫ్ జాకెట్లు, బోట్లు, రాపిడ్ రెస్క్యూ టీములు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎటువంటి మానవ, పశు సంపద నష్టం వాటిల్లకుండా పూర్తి స్థాయిలో అప్రమత్తం వ్యవహరించాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగుల జాబితాలు సిద్ధం చేసి మొబైల్ వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఐ సి డి ఎస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.నీటిపారుదల శాఖ గోదావరి నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి మొదటి, రెండో, మూడో హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచరం అందించాలని తెలిపారు.ఆర్ ఒబి శాఖ బలహీన వంతెనలు, రహదారులను తనిఖీ చేసి జేసీబీ లు, రోడ్ క్లియరెన్స్ యంత్రాలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. విద్యుత్ శాఖ రిలీఫ్ క్యాంపులు, ఆసుపత్రులకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా జనరేటర్ లు సిద్ధం చేయాలన్నారు. గ్రామీణ జల సరఫరా, సివిల్ సప్లైస్, పంచాయతీ రాజ్, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖలు తమ తమ బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక హెచ్చరికలను మాత్రమే పాటించాలని, అవసరమైతే స్థానిక అధికారులు, గ్రామ సచివాలయాలు. కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ కోరారు. ప్రజలకు అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూమ్ నెంబర్ లు 24 ఇ 7 రంపచోడవరం కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ 18004254225 చింతూరు సబ్ కలెక్టర్ -- 9490026397, 8121729228 కూనవరం -- 9652814712 వి.ఆర్.పురం -- 7893946774




## డీఎస్సీ అవకతవకలపై విచారణ జరపాలి: మంత్రి
# నారా లోకేష్ రాజీనామాకు వైయస్సార్ సిపీ డిమాండ్

**నంద్యాల:జులై=31 ప్రజాజ్యోతి** డీఎస్సీ నియామకాల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, వీటిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించడంతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్ ఆర్ సిపినంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర సీఈసీ నెంబర్ మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి ,వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్డీఓ రామునాయక్‌కు పార్టీ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ... డీఎస్సీ ఫలితాల తీరు విస్మయానికి గురిచేస్తోందన్నారు. విద్యాశాఖలో పనిచేస్తున్న ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి ఫస్ట్ ర్యాంక్ రావడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా స్పోర్ట్స్ కోటా కింద ఏకంగా 420 మందికి ఉద్యోగాలు కట్టబెట్టడం అత్యంత అన్యాయమని, రేయింబవళ్లు కష్టపడి చదివిన నిజమైన నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. కేవలం కూటమి/టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఉద్యోగాలు కట్టబెట్టడానికే ఈ నియామకాల ప్రక్రియను వాడుకున్నారని విమర్శించారు. అలాగే, ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే నిరుద్యోగ భృతి చెల్లించాలని, విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో పాటు 'వసతి దీవెన' నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్న కూటమి నాయకులు గ్రామాలు, ఇళ్ల వద్దకు వస్తే హామీల అమలుపై నిలదీయాలని ప్రజలకు, నిరుద్యోగులకు ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ కౌన్సిల్ మెంబర్స్ రామలింగారెడ్డి, సాయినాథ్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి ,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎస్కే యూనివర్సిటీ బాషా, నంద్యాల జిల్లా పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్ మిల్ అమీర్, సుమంత్ రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, వైసిపి జిల్లా స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు సురేష్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్, వైసిపి జిల్లా యూత్ వింగ్ సెక్రెటరీ గగ్గటూరు చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు కరుణాకర్ రెడ్డి,



## జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలం

**త్వరలోనే పరిష్కరిస్తాం: మంత్రి రామానాయుడు**

**జర్నలిస్టు డే సందర్భంగా వినతిపత్రం అందజేసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు**

**శంఖవరం: అన్నవరం, జూలై 31, (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో ఉన్నాయని, సానుకూలంగా ఉన్న ఆయన వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.
కాకినాడ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రిని శుక్రవారం అన్నవరంలోని వన్ రెస్టారెంట్ వద్ద ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు కలిసి జర్నలిస్టు డే సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజ శారు. మంత్రి వాటిపై సాను కూలంగా స్పందించారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు, పెన్షన్, సంక్షేమ నిధి, మీడియా కమిషన్ ఏర్పా టు, ఆంధ్రప్రదేశ్ మా పత్రిక పునరుద ్ధరణతో పాటు పదకొండు ప్రధాన డిమాం డ్లను వినతిపత్రంలో పేర్కొ న్నట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వి. నవీన్ రాజ్, కార్యదర్శి లక్ష్మణ్, త్రినాథ్, అధికార్, బి. లోవరాజు, రామకృష్ణ, బాబురావు, సత్య, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీ పిలుపులోభాగంగా ఈనెల 6నుండి 15 వతారీకు వరకు జరుగు పాదయాత్రలు జయప్రదంచేయాలని కోరిన సిపిఐ నాయకులు



**బనగానపల్లె:జులై=31ప్రజాజ్యోతి** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈనెల ఆరవ తారీకు నుండి 15వ తారీకు వరకు జరుగు పాదయాత్రలు జీపు జాతాలు జయప్రదం చేయాలని కోరుతూ బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం కేంద్రంలో సిపిఐ నియోజకవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య అవుకు మండల కార్యదర్శి నాగ ఆంజనేయులు సిపిఐ కొలిమిగుండ్ల మండల కార్యదర్శి సూర్యనారాయణ ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి నాలుగు మండలాల ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలు

**ప్రతి ఒక్కరికి అందాలి. నంద్యాల టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరీ శకుంతలమ్మ.నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ చింతకుంట్ల బుసిరెడ్డి.**

**నంద్యాల శిరివెళ్ల :జులై=31 ప్రజా జ్యోతి** ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్లమండలం పరిది ,లోని కోటపాడు గ్రామంలో ఎమ్మెల్యే అఖిల ప్రియ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్న నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు కల్లూరు శకుంతలమ్మ , నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ చింతకుంట్ల బూసిరెడ్డి ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ, గ్రామంలో సిసి రోడ్లు కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు వచ్చిన తర్వాత అభివృద్ధి చేసి చూపిచ్చిందని ఆయన అన్నారు. అదేవిధంగా గురువారం నాడు కోటపాడు గ్రామంలో డోర్ టు డోర్ క్యాంపియన్ లో భాగంగా.71 వ బూత్ పరిధిలో ప్రజలకు సంక్షేమ పథకాల గురించి ప్రభుత్వం చేపడుతున్నఅభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పొంగుతున్న శబరి, సోకులేరు నదులు

**వి ఆర్ పురం, చింతూరు మండలాల మధ్య రాకపోకలు బంద్**



**చింతూరు జూలై 31 ప్రజాజ్యోతి** గత నాలుగు రోజులు గా కురుస్తున్న వాహనాలకు చింతూరు మండలంలో సోకిలేరు, శబరి, కుయ్ గురువాగు, సీలేరు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. సోకులేరు పొంగి ప్రవహించడంతో నరసింగ పేట, చూటూరు గ్రామాల మధ్య సోకిలేరు బ్రిడ్జి మీద నీరు ప్రవహించడంతో విఆర్ పురం, చింతూరు మండలాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. మండల తాసిల్దార్ అర్జున్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విగ్నేష్, వీఆర్ఓ, రామచంద్రం,కార్యదర్శి మోహన్, తదితరులు సోకిలేరు వద్ద ఒకనాటు పడవ ఏర్పాటు చేశారు. రాకపోకలు జరిపే వారికి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రమాదకరమైన వాగుల్లో దిగి రాకపోకలు సాగించరాదని పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా గోదావరి నది భద్రాచలం వద్ద 48 అడుగులకు చేరింది. దీంతో కూనవరం మండలం మురుమూరు గ్రామం వద్ద రోడ్డు పైకి నీరు చేరడంతో భద్రాచలానికి కూనవరానికి రాకపోకలు స్తంభించిపోయాయి. జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ వి ఆర్ పురం మండలం లోని శ్రీరామగిరి, వి ఆర్ పురం, రేఖపల్లి గ్రామాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితి సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.

## ఓటర్ల జాబితా విడుదల.. ఆగస్టు 30 వరకు అభ్యంతరాలకు అవకాశం

**బాపట్ల జూలై 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భారత ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు రూపొందించి ముద్రించిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితాను జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ శుక్రవారం విడుదల చేశారు. స్థానిక కలెక్టరేట్‌లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జాబితాను ఆవిష్కరించి, అనంతరం సాఫ్ట్ కాపీలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే అనంతరం రూపొందించిన తాజా ఓటర్ల జాబితాలో ప్రతి పౌరుడు తన పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు పేరు లేకపోయినా, వివరాల్లో సవరణ అవసరమైనా లేదా ఓటు బదిలీ చేసుకోవాలన్నా ఆగస్టు 30 వరకు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి, బీజేపీ నాయకుడు రామకృష్ణ, సీపీఐ నాయకుడు కొండయ్యతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ముంపు ప్రాంతాలను సందర్శించిన టీడీపీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్



**చింతూరు జూలై 31 ప్రజాజ్యోతి** పోలవరం జిల్లా చింతూరు మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపుకు గురవుతున్న ప్రాంతాలను చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. చింతూరు--ముకునూరు మధ్య ఉన్న సోకులేరు వంతెన వరద నీటిలో మునిగిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితిని ఆయన పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతూరు మండలంలోని 11 గ్రామాలు, వి.ఆర్.పురం మండలంలోని 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ఉధృతి తగ్గే వరకు ఎవరూ నీటిలోకి వెళ్లకూడదని, వంతెనలు దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే సంబంధిత అధికారులు ముంపు ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అర్జున రావు ,ఎంపీడీఓ శ్రీనివాస్ దొర, వి ఆర్ వో రామచంద్రం,మోహన్ మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సల్మాన్ రాజు,తమ్మయ్య పాల్గొన్నారు.ద

## డెంగ్యూ నివారణకు ప్రజలు సహకరించాలి

**సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా జ్యోతి)** డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వచ్చే ప్రమాదకర జ్వరాల నివారణకు ప్రజలందరూ సహకరించాలని సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కలసపాడు మండలం ఈ తంబళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల (జులై 1 నుండి 31 వరకు) డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ శుక్రవారం 'డ్రై డే' పాటిస్తూ, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటే దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చన్నారు. తద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులను నివారించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన భద్రత ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర డీజీపీ



**విజయనగరం జూలై 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 1న భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో చేపట్టిన బందోబస్తు, భద్రత ఏర్పాట్లను రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ శుక్రవారం పరిశీలించారు.ఎయిర్‌పోర్టు ఆవరణంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, టెర్మినల్ భవనం, ప్రధాని సభా ప్రాంగణం, థింసా నృత్య ప్రదర్శన ప్రాంతాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సుమారు మూడు వేల సీసీ కెమెరాల ద్వారా క్రౌడ్ మేనేజ్‌మెంట్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ప్రాంతాలు, సభా ప్రాంగణాన్ని నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు డీజీపీకి వివరించారు.సభా ప్రాంగణంలోకి వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతించాలని, కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రజలు సురక్షితంగా వెళ్లేలా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని డీజీపీ ఆదేశించారు. జాతీయ రహదారిపై వాహనదారులకు స్పష్టమైన సైనేజీలు ఏర్పాటు చేసి, నిర్దేశిత పార్కింగ్ ప్రాంతాలకు వాహనాలను మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.డీజీపీ వెంట అదనపు డీజీ ఎన్. మధుసూదన రెడ్డి, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఐజీ కె. శ్రీకాంత్, ఈగల్ ఐజీ ఏ.కే. రవికృష్ణ, విశాఖ రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, విజయనగరం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ లో ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి.

**వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి జయ సరిత. పాలకొల్లు.**




**ప్రజా జ్యోతి రిపోర్టర్కొట్టి రామం. జూలై 31.** రిజిస్ట్రేషన్ ప్రైవేటీ కరణను నిరశిస్తూ పాలకొల్లులో క్షీరపురి దస్తావేజు లేఖర్ల సంఘం నిరవధిక సమ్మె చేస్తున్న హిస్తున్న దస్తావే జులు లేఖర్ల కు సంఘీ భావం తెలియజేస్తూ న్యాయ వాది వైఎస్ఆర్సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి కర్రా జయ సరితశుక్రవారం లేఖర్ల నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయసరిత మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లు ప్రైవేటీకరణ చెయ్యాలన్న ప్రభుత్వం నిర్ణయం తో నాలుగు లక్షలు మంది లేఖర్ల కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయం వెనక్కి తీసుకొని లేఖర్ల కుటుంబాలకు న్యాయం చెయ్యాలన్నారు. రిజిస్ట్రేషన్ లను బలోపేతం చెయ్యటం పోయి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడటంలో అంతర్యము ఏమిటని ప్రశ్నించారు. దీని వలన అవినీతికి బాట వేసినట్లు అవుతుందని అన్నారు. రిజిస్ట్రేషన్ ప్రైవేటుపరం చేయాలన్న నిర్ణయం వెనక్కు తీసుకోవాలని జయ సరిత డిమాండ్ చేశారు. వైస్సార్సీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు పలువురు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు ముందస్తు చర్యలు చేపట్టాలి: కలెక్టర్‌కు సీపీఎం వినతి

**ప్రతి కుటుంబానికి రెండు నెలల నిత్యావసర వస్తువులు అందించాలని డిమాండ్**

**ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు, బఫర్ స్టాక్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తివరద ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్, బోటు సౌకర్యాల కల్పనకు వినతి**





**కూనవరం, జూలై 31 (ప్రజా జ్యోతి):**దఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నదికి వరద ఉధృతి పెరిగి 48 అడుగులు దాటడంతో ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తమవుతున్నారు. ఇప్పటికే పలువురు కుటుంబాలు తమ సామాన్లను సర్దుకుని సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. ఈ నేపథ్యంలో కూనవరం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను సీపీఎం మండల కమిటీ నాయకులు కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ముంపు కారణంగా ప్రతి కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని, అవసరమైన బఫర్ స్టాక్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. వరదల అనంతరం అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రతి గ్రామంలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వరద ప్రభావిత గ్రామాలకు బోటు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యుత్ అంతరాయం లేకుండా ఎత్తైన ప్రాంతాల నుంచి విద్యుత్ సరఫరా చేయడంతో పాటు చిన్నార్కూర్ నుంచి బురదగూడెం వరకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా చిన్నార్కూర్--బోదునూరు--ఏడుగురాళ్లపల్లి, బురదగూడెం--తుమ్మల గ్రామాల మధ్య రోడ్డు సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, నాగమణి, తమ్మయ్య, ఎంపీటీసీ అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రై డే పాటిద్దాం.. డెంగ్యూను నివారిద్దాం







**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూలై 31:** యాంటీ డెంగ్యూ మాసం--2026 సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో శుక్రవారం యూపీహెచ్‌సీ (అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) భగత్ సింగ్ నగర్ పరిధిలోని ఇందిరానగర్ గ్రామంలో " (ఫ్రైడే డ్రై డే)" ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత, నీరు నిల్వ కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.దఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. పి. యోగంధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రతి లి (ఫ్రైడే డ్ర డే)లిలిను తప్పనిసరిగా పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల ఉత్పత్తి కేంద్రాలను పూర్తిగా నిర్మూలించాలని సూచించారు. ప్రజలు తమ ఇళ్లు, కార్యాలయాలు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి (డీఎంఓ) డా. ఎస్.కె. ఆరిఫుల్లా, డా. ధీరజ్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ (వైద్యాధికారి) డా. జి. వెంకటరెడ్డి, ఏఎంఓ (సహాయ మలేరియా అధికారి) ఈ. నాగలక్ష్మి రెడ్డి, ఎస్‌యూఓ (సీనియర్ యూనిట్ అధికారి) ఎం.వి.వి. ప్రసాద్, భగత్ సింగ్ నగర్ ప్రాంత ఎస్‌యూఓ జయరత్న, పీహెచ్‌ఎన్ (ప్రజారోగ్య నర్సు) డి. నాగరాజు, ఎంపీహెచ్‌ఏలు (బహుళ ప్రయోజన ఆరోగ్య సహాయకులు), ఏఎన్‌ఎంలు (అనుబంధ నర్సు మిడ్‌వైఫ్‌లు), ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూలర్లు, నీటి ట్యాంకులు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు మరియు ఇతర నీరు నిల్వ ఉండే వస్తువులను ప్రతి (ఫ్రైడే) తప్పనిసరిగా శుభ్రపరచాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. (ఫ్రైడే డ్రై డే) -- ప్రతి (ఫ్రైడే) డ్రై డే పాటిద్దాం... డెంగ్యూను నివారిద్దాం." అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేసి, డెంగ్యూ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

## శబరి--గోదావరి నీటిమట్టాల పెరుగుదలతో ముందస్తు చర్యలకు ఆదేశాలు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**24 గంటల కంట్రోల్ రూమ్ ద్వారా వరద పరిస్థితుల పర్యవేక్షణ**

**ప్రమాదగ్రస్త గ్రామాల ప్రజల తరలింపు, రిలీఫ్ క్యాంపుల ఏర్పాటుకు ప్రాధాన్యం**

**రక్షణ బృందాలు, బోట్లు, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచన**

**ప్రజలు అధికారిక హెచ్చరికలనే నమ్మాలని కలెక్టర్ విజ్ఞప్తి**




**కూనవరం , జూలై 31 (ప్రజాజ్యోతి):**దశబరి--గోదావరి నదుల్లో నీటిమట్టాలు పెరుగుతున్న నేపథ్యంలో చింతూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని శాఖలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం క్షేత్రస్థాయిలో వరద పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, 2026 ఫ్లడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక ప్రకారం ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖను నోడల్ శాఖగా నియమించి 24 గంటల కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రమాదగ్రస్త గ్రామాల గుర్తింపు, ప్రజల తరలింపు, రిలీఫ్ షెల్టర్ల ఏర్పాటు, తాగునీరు, ఆహారం, నిత్యావసరాల సరఫరా వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసు, మత్స్య, అగ్నిమాపక శాఖలు బోట్లు, లైఫ్ జాకెట్లు, రాపిడ్ రెస్క్యూ బృందాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. వైద్యశాఖ గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగుల జాబితాలను సిద్ధం చేసి మొబైల్ వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ గోదావరి నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తూ హెచ్చరికలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. ఆర్ అండ్ బి శాఖ బలహీన వంతెనలు, రహదారులను తనిఖీ చేసి జేసీబీలు, రోడ్ క్లియరెన్స్ యంత్రాలు సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ శాఖ రిలీఫ్ క్యాంపులు, ఆసుపత్రులకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా జనరేటర్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామీణ జల సరఫరా, సివిల్ సప్లైస్, పంచాయతీరాజ్, పశు సంవర్ధక, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక హెచ్చరికలను మాత్రమే పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

అత్యవసర సంప్రదింపు నంబర్లు: టోల్ ఫ్రీ: 1800 425 4225 చింతూరు సబ్ కలెక్టర్: 9490026397, 8121729228 కూనవరం: 9652814712 వి.ఆర్.పురం: 7893946774

## ప్రతి గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో ....

**టిడిపి జెండా ఎగురవేయడం ఖాయం .... తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్**

**:-చంద్రబాబు నాయుడు పాలన అద్భుతమైన పాలన....**

**:-సూపర్ సిక్స్ పథకాలే ఇందుకు నిదర్శనం....**

**:-రెండేళ్లలోనే 95% హామీలను నెరవేర్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం...**

**:-రాష్ట్ర ప్రజలందరూ కూటమి వైపే ఉన్నారు...**

**:-చంద్రబాబు నాయుడు అభివృద్ధి,క్షేమం గురించి ప్రజలకు వివరిస్తున్న అడివప్ప గౌడ్ ....**



**కౌతాళం, జులై 31 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో శుక్రవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించామని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు. సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ రెండేళ్లలో అందించిన సంక్షేమం సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించామని తెలిపారు. ఎన్నడు లేనివిధంగా రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు. అనంతరం. గ్రామం అభివృద్ధి మరియు సమస్యలను అడిగి తెలుసుకుంటూ సమస్యలను త్వరగతిన పరిష్కారం చేస్తామని తెదేపా రాష్ట్ర రైతు సంఘం అడివప్ప గౌడ్ తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమములో ఆది బసవరాజ్ గౌడ్,మేటి బసవరాజ్ గౌడ్, మారేష్ మరియు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# పేదలకు కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు

**గొల్లప్రోలు టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారునికి రూ.40,000 చెక్కు పంపిణీ**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు, జూలై 31(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం గొల్లప్రోలు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమశీ నిర్వహించారు.

**బాధితునికి రూ.40 వేల ఆర్థిక సాయం**

గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు ఈబీసీ కాలనీకి చెందిన గానుగుల గణపతి అనే వ్యక్తి గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అయితే వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న ఆయన, ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. బాధితుడి పరిస్థితిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం.. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40,000 మంజూరు చేసింది.ప్రభుత్వం నుంచి మంజూరైన ఈ ఆర్థిక సాయం చెక్కును శుక్రవారం గొల్లప్రోలు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు చేతుల మీదుగా లబ్ధిదారుడు గానుగుల గణపతికి అందజేశారు. ఈ సందర్భంగా గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు, సాయం అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న సమయంలో సీఎం సహాయ నిధి ద్వారా సాయం అందడం ఆ కుటుంబానికి ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


# బద్వేల్ పట్టణ పారిశుధ్యంపై మున్సిపల్ కమీషనర్ ప్రత్యేక సమీక్ష






**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 31 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ యం.కృష్ణ గారి అధ్యక్షతన వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం జరిగింది. పట్టణ పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ.. ప్రతి వార్డులోనూ ఇంటింటి చెత్త సేకరణ, తడి–పొడి వ్యర్థాల వేరుచేయడం వంటి పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రహదారులు, కాలువల పరిశుభ్రతతో పాటు దోమల నివారణకు నిల్వ నీటిని వెంటనే తొలగించాలని సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రతి వార్డులో తప్పనిసరిగా అమలు చేస్తూ, సేకరించిన వ్యర్థాలను రికవరీ కేంద్రానికి సక్రమంగా తరలించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి. రమణయ్య, క్లర్క్ రాజేష్, వార్డు శానిటేషన్ సెక్రటరీలు మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# నేతన్న నేస్తం' గడువుపై వస్తున్న వార్తలు నిజం కాదు: ఏపీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'నేతన్న నేస్తం' పథకం ద్వారా అర్హులైన చేనేత కళాకారులకు రూ. 25 వేలు మంజూరు చేసేందుకు జీవో నెంబర్ 187 విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ జీవోకు సంబంధించి సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల వివరాలను చెక్ చేయడానికి జూలై 31 చివరి తేదీ అంటూ సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం ఎలాంటి నిజం లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సూరిశెట్టి జయకృష్ణ స్పష్టం చేశారు. సచివాలయాలకు ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ఆదేశాలు లేదా జీవోలు రాలేదని ఆయన తెలిపారు. ఈ విషయం పై సూరిశెట్టి జయకృష్ణ శుక్రవారం కాకినాడ జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి సూరిబాబు కలవగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉచిత విద్యుత్ పొందుతున్న లబ్ధిదారుల జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 51,952 మంది నేతన్న నేస్తం పథకానికి అర్హులుగా ఉన్నారని ఏడీ సూరిబాబు ఈ సందర్భంగా తెలిపారు.అయితే, కేవలం ఉచిత విద్యుత్ కనెక్షన్ ఉన్నవారే కాకుండా, కాకినాడ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మగ్గం ద్వారా నేసే చేనేత కళాకారులు ఇంకా చాలా మంది ఉన్నారని జయకృష్ణ దృష్టికి వచ్చింది. మగ్గం నమ్ముకుని జీవిస్తున్న అర్హులైన ప్రతి చేనేత కళాకారునికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఏడీ ద్వారా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మ కు ఒక సమగ్ర నివేదికను పంపించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ అంశంపై ప్రభుత్వం పూర్తి విచారణ జరుపుతుందని సూరిశెట్టి జయకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ అర్హులైన ప్రతి చేనేత కళాకారునికి 'నేతన్న నేస్తం' ద్వారా రూ. 25 వేల ఆర్థిక సాయం అందేలా చూస్తారని ఆయన వెల్లడించారు. కాబట్టి నేతన్నలు సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దని ఆయన కోరారు.

# 32వ వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు జూలై 31 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 32వ వార్డులో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు షికారి కాలనీ అభివృ ద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే గతంలో వైసీపీ కౌన్సిలర్‌గా ఉన్న సుధాకర్ అని పేర్కొన్నారు. వార్డు సమస్య లను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అప్పటి నాయకులు పట్టించుకోక పోవడంతో, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నాయకత్వంపై విశ్వాసంతో తెలుగుదేశం పార్టీలో చేరారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే 32వ వార్డు అభివృద్ధికి మొత్తం రూ.85 లక్షలు కేటాయించి పనులు చేపట్టా మని చెప్పారు. ఇందులో ఇప్పటికే రూ.60 లక్షలతో సిసి రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయగా, రూ.10 లక్షలతో డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తిచేశామని తెలిపారు. ప్రస్తుతం రూ.15 లక్షలతో షికారి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నా మని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికీ సమాన ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో కూడా ఈ అభివృద్ధిని దృష్టిలో పెట్టు కుని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు అడగడానికి వస్తారని, గత ఐదేళ్లలో వారు చేసిన అభివృద్ధి ఏమిటని ప్రజలు ప్రశ్నించాలని, అభివృద్ధికి తోడ్పడుతున్న తెలుగుదేశం పార్టీకే మద్దతు ఇవ్వాలని గుమ్మనూరు నారాయణ స్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 32 వ వార్డు కౌన్సిలర్ వై.సుధాకర్, మున్సిపల్ అధికారులు డి ఈ రవి ప్రకాష్ నాయుడు, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

**నియోజకవర్గంలో తాసిల్దార్లకు జర్నలిస్టుల వినతి పత్రం**





**శంఖవరం, ప్రత్తిపాడు, జులై 31 (ప్రజా జ్యోతి న్యూస్):** జర్నలిస్టు డిమాండ్స్ డే పురస్కరించుకుని ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం కాకినాడ జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో ఫెడరేషన్ నాయకులు తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ప్రత్తిపాడులో స్థానిక తాసిల్దారు ఎం. సూర్య ప్రభకు, శంఖవరంలో మండల తాసిల్దారు ఎం. సూరిబాబుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాలు, పెన్షన్, సంక్షేమ నిధి, మీడియా కమిషన్ ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక పునరుద్ధరణతో పాటు పదకొండు ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రాల్లో కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వి. నవీన్ రాజ్ మాట్లాడుతూ రెండు వేల తొమ్మిది నుండి జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య పెండింగ్ లో ఉందని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్ల చొప్పున స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్లు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో మరింత ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో ఫెడరేషన్ రాష్ట్ర సభ్యుడు ఎం.డి. అధికార్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, మీడియా అధికారి త్రినాథ్, జిల్లా కోశాధికారి ప్రగడ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల లోవరాజు, శివ గణేష్, కమిటీ సభ్యులు కొత్తూరు బాబురావు, శిడగం మాధవ్, కొల్లేపర దుర్గాశ్రీనివాస్, వై. వెంకట్రావు, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ పర్యటనలో మంత్రి నారా లోకేష్ ని కలిసిన కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కరెడ్డి మరియు ఉరుకుంద మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప



**కౌతాళం జూలై 31 ప్రజా జ్యోతి** ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పత్తికొండ పర్యటనలో భాగంగా ఉరుకుంద శ్రీ ఈరన్న స్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చెన్న బసప్ప మంత్రికి పలు విజ్ఞప్తులు చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిస్వార్థంగా, అంకితభావంతో పార్టీ కోసం పని చేసిన సీనియర్ కార్యకర్తలను, నాయకులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.పార్టీ జెండాను భుజాన వేసుకుని క్షేత్ర స్థాయిలో కష్టపడిన కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అని,అలాంటి వారిని ప్రోత్సహిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్ బాబు,కష్టకాలంలో పార్టీని నమ్ముకుని పని చేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తుంచుకుంటుందని,వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు చెన్న బసప్ప తెలిపారు.

## కౌతాళం టౌన్ నందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం




**కౌతాళం జూలై 31 ప్రజా జ్యోతి** కౌతాళం మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న కౌతాళం టిడిపి నాయకులు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని సంక్షేమం మరియు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని త్వరలోనే వాటిని కూడా నెరవేరుస్తామని హామీ ఇచ్చిన సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు మరియు మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్ ఈ కార్యక్రమంలో కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు, కౌతాళం మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానందు,రైతు సంఘం అధ్యక్షులు గిరి,యువ నాయకులు సుల్తాన్ సుభాన్,యూనిట్ ఇంచార్జ్ నబి,బూత్ ఇంచార్జ్ రేవన్న,ఈరన్న మరియు గోపాల్ పాల్గొన్నారు.

## వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దు**

**అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి, వదంతులను నమ్మవద్దు**

**ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**



వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్న ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

**ఎటపాక, జూలై 31 (ప్రజాజ్యోతి):** గోదావరి వరదల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు చేరడంతో గేట్లు ఎత్తివేయాల్సి వచ్చిందని, దీంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోందని తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారని, సాయంత్రానికి 48 అడుగులకు చేరుకోవడంతో రెండో ప్రమాద హెచ్చరిక కూడా జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎటపాక మండల పరిధిలోని మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు వెళ్లరాదని, గోదావరి తీర ప్రాంతాలకు ప్రజలు అనవసరంగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అధికారులు ఎప్పటికప్పుడు ఇస్తున్న సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు చేపడుతోందని తెలిపారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు కోరారు.

## ఇంటింటీ కి తెలుగుదేశం కార్యక్రమం- మండల నాయకులు కాశీం వలి



**నందవరం, జులై 31(ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 45 రోజుల ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు నందవరం మండలం పొరకలదిన్నే మరియు సోమల గూడూర్ బూత్ నెంబర్ 23.24.21.22. మండల కన్వీనర్ కాసిం వలి క్లస్టర్ ఇంచార్జ్. కురువ వీరేష్,యూనిటీ ఇంచార్జ్ వెంకటరాంరెడ్డి .కో యూనిట్ ఇన్చార్జ్ వీరేష్ బూతుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలితాలను వివరించారు. ప్రతి కుటుంబానికి ఇంటింటా తెలుగుదేశం కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోమల గూడూరు గ్రామ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి పొనకలదిన్నెగ్రామ పార్టీ అధ్యక్షురాలు శాంతమ్మ బూత్ కన్వీనర్ లక్ష్మీకాంత్, కాసిం వలి, బి సోమన్న, పి సతీష్, సి సురేష్, బి మాదన్న, బి రామాంజనేయులు తదితరలు పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు.

**జిల్లా ఉపాధ్యక్షుడు ఆలపాక శ్రీనివాసులు గౌడ్.**



**ముత్తుకూరు, జూలై 31 (ప్రజా జ్యోతి)** గౌడ్ కులస్తుల పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసే కార్యక్రమాన్ని జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం మరియు గౌడ సేవా సమితి ట్రస్ట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు ఆలపాక శ్రీనివాసులు గౌడ్ శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వర్గీయ కోసూరు గోవిందయ్య గౌడ్ ఈ ట్రస్టును ప్రారంభించినట్లు గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 480 మార్కులు పైబడిన గౌడ కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో పాటు విద్య సామాగ్రిని అందజేస్తామన్నారు. వచ్చే నెల రెండో తేదీన జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్ నందు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కోసూరు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో 157మంది విద్యార్థులు ట్రస్ట్ ద్వారా ప్రయోజనాలతో పాటు ప్రోత్సహించబడతారని జిల్లా ఉపాధ్యక్షుడు ఆలపాక పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధికంగా రావాలన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు సమష్టి కృషి అవసరం

**– జేసీ భావన వశిష్ఠ**







**బాపట్ల జూలై 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** గంజాయి వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా కాపాడటం ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గత నెలలో జిల్లాలో 132 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, ఈగల్ పల్లె పాట కార్యక్రమం ద్వారా 445 మందికి చైతన్యం కల్పించినట్లు వెల్లడించారు.జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగానికి అనుకూలంగా గుర్తించిన 50 ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. డి-అడిక్షన్ కేంద్రాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో పోలీసు అధికారులు 15 డ్రోన్ కెమెరాలతో డ్రోన్ సర్వేలెన్స్ నిర్వహిస్తున్నట్లు, కాసో విధానంలో 55 ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. ఈ సమావేశంలో డీటీఓ పరంధామ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఆర్డీవోలు, డీఎస్పీలు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన వీర్ల సూరిబాబు

**--ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ,జ్యోతుల నెహ్రూతో కలిసి ఘన సన్మానం**

**--అన్నవరం సత్యదేవుని చిత్రపటం,ప్రసాదం అందజేత**



**కాకినాడ జిల్లా జూలై 31 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పర్యటనలో భాగంగా అన్నవరం విచ్చేసిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడిని అన్నవరం టౌన్ టీడీపీ నాయకుడు వీర్ల సూరి బాబు.. ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ,జ్యోతుల నెహ్రూతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మలను ఘనంగా సన్మానించి అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి చిత్రపటంతో పాటు దేవస్థానం ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్నవరం టౌన్ టీడీపీ నాయకులు బొమ్మిడి సత్యనారాయణ,మెరపల నరసయ్య,పలివెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎటువంటి పరిస్థితిని ఎదుర్కోవడానికైనా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది - ప్రజలు అప్రమత్తంగ, ధైర్యంగ ఉండాలిలి:కలెక్టర్ కే, వెట్రి సెల్వి

**ముంపునపు గురయ్యే దిగువ ప్రాంత, పరివాహక ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**ప్రజలు ఎవ్వరు నదిలోకి వెళ్లవద్దు-ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, విహార యాత్రలు వంటివి చెయ్యవద్దు**

**గోదావరి నది పరివాహక, లోతట్టు గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా పక్కాచర్యలు చేపట్టాలి**





**వేలేరుపాడు : 31 జూలై వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )**దవేలేరుపాడు మండలం వేలేరుపాడు తహశీల్దారు సమావేశ మందిరంలో శుక్రవారం వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున వేలేరుపాడు, కుక్కునూరు మండలాలు వరద ప్రభావిత, లోతట్టు ప్రాంతాలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.వివిధ శాఖలు అధికారులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు. ఫీల్డు విజిట్ అనంతరం జిల్లా కలెక్టరు రెండవసారి అధికారులతో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున వేలేరుపాడు, కుక్కునూరు మండలాలు వరదప్రభావిత, లోతట్టు ప్రాంతాలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు యుద్ధ ప్రాదిపతిన తరలించాలని ఆదేశించారు. అదే క్రమంలో పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. గత వరద పరిస్థితులను అధ్యయనం చేసి, ప్రస్తుత ఉన్న పరిస్థితులను పక్కా చర్యలు చేపట్టాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులందరూ అప్రమత్తతో ఉండి, ఎటువంటి ఆస్థి, ప్రాణనష్టం జరగకుండా పక్కాచర్యలు తీసుకోవాలన్నారు. పెదవాగుకు వరద ఉధృతిపై ప్రజలను అప్రమత్తం చేయాలని, నదికి అనుకుని ఉన్న ప్రజలు తమ నివాసాలను ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. నదిలోకి ఎవరూ ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, విహారయాత్రలు వంటివి చెయ్యకుండా ఆయా గ్రామాలలో అధికారులు టామ్ టామ్ ద్వారా తెలియ జేయాలన్నారు. ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలలో బోట్లు, గజఈతగాళ్లను సిద్ధం చేయాలన్నారు. ఆగస్టు 15వ తేదీ లోగా ప్రసవించే గర్భిణీలు, ఐరిస్క్ గర్భిణీస్త్రీలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని, చిన్నపిల్లలు, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. గ్రామస్థాయిలో రెవిన్యూ, పంచాయతీ, వైద్యఆరోగ్య శాఖ, అగ్నిమాపక సిబ్బంది, తదితర శాఖలు అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. రెండు మండలాలకు 12 బోట్లు కావాలని, ఇప్పటికే నాలుగు బోట్లు సిద్ధంగా ఉన్నాయని రేపటికి 8 బోట్లు సిద్ధంచెయ్యాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. ప్రతి హాబిటేషన్లో ప్రత్యేక అధికారి, అన్ని మందులతో పాటు పాము కాటు విరుగుడు మందుతో వైద్య శిబిరాలు సిద్ధంచెయ్యాలని వైద్యఆరోగ్యశాఖ అధికారికి ఆదేశించామని తెలిపారు. 750 టార్పాయిన్లు లోతట్టు ప్రాంతాలకు పంపిణీ చేశామని, ఇంకా అవసర మైన వారిని గుర్తించి వారికి కూడా టార్పాయిన్లు అందించాలని అన్నారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్టిఆర్ఎఫ్ బృందాలు ఎట్టిపరిస్థితుల్లోనూ వరదప్రభావిత ప్రాంతాలకు చేరుకోవాలని ఆయా శాఖ అధికారిని జిల్లా కలెక్టరు ఫోన్లో ఆదేశించారు. వేలేరుపాడు మండలానికి 7, కుక్కునూరు మండలానికి 5 భారీ జనరేటర్లను సిద్ధం చేశామన్నారు. అంగన్వాడి, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, వసతిగృహాలకు ఏటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఆయా ఉపాధ్యాయులు, వార్డెన్లు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో, వసతిగృహాల్లో 1000 లీటర్లు సామర్థ్యం కలిగిన సింథటిక్ ట్యాంకులు ఉదయానికి అందేలా చూసి, మంచినీటిని నిల్వలు పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి, 24 గంటలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువులు, మూగ జీవాలు సురక్షిత ప్రాంతాలకు తరలించి, దాణా, మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. వాహనాలు, 108, 104, అగ్నిమాపకదళ వాహనాలు, లైఫ్ జాకెట్లు, గజఈతగాళ్లు, వరద విపత్తునివారణ ఆధునిక యంత్రాలు, పరికరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు సూచనలను, సలహాలను పాటించాలని, పుకార్లు, వదంతులు నమ్మవద్దని ప్రజలకు జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇవో పి.జగదాంబ, ఆర్డీవో యం.వి. రమణ, ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి జి.వి.కె.మల...

## జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి పిఠాపురం పాడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌కు వినతిపత్రం

**ఆధ్వర్యంలో ఏపిడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ సంయుక్త బృందం**



**కాకినాడ జిల్లా పిఠాపురం, జూలై 31:(ప్రజా జ్యోతి)**(ప్రతినిధి. బోర శివారెడ్డి.) రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, వారి పెండింగ్ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు.జర్నలిస్టుల డిమాండ్స్ డే పురస్కరించుకుని పిఠాపురంలోని పాడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను జర్నలిస్టుల సంయుక్త ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ.. సమాజంలో నాలుగో స్తంభంగా జర్నలిజం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వేలాది మంది జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి, ఎండనక, వాననక ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ ప్రజల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడంలోనూ జర్నలిస్టులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నా రని వివరించారు. ఇంతటి కీలక పాత్ర పోషిస్తున్న ప్పటికీ, ప్రస్తుతం జర్నలిస్టు లు అనేక ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు ఫైళ్లు, డిమాండ్లు పెండింగ్‌లోనే ఉండిపోయాయని తెలిపారు . ప్రభుత్వం తక్షణమే స్పందించి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ల జారీ వంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ అసోసియేషన్ల నాయకులు, పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ప్రతినిధులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను పరామర్శించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

**- కక్ష సాధింపు సాధింపు చర్యలు సరికాదు**

**- జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ**



**ఆముదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్ :**మాజీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయమ్మతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఆయన నివాసంలో పరామర్శించారు.ఈ సందర్భంగా భూ వివాదానికి సంబంధించిన కేసు వివరాలను తమ్మినేని సీతారాం వారికి వివరించారు.వివాదాస్పద భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేశామని, ఈ వ్యవహారంలో తామే బాధితులమని భావించి సివిల్ కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. సివిల్ వివాదం విచారణలో ఉండగానే రాజకీయ కక్షసాధింపుతో క్రిమినల్ కేసులు నమోదు చేయడం, అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. తమ్మినేని సీతారాంపై ప్రభుత్వం రాజకీయ ప్రేరేపిత చర్యలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు.చట్టపరమైన పోరాటంలో పార్టీ అండగా ఉంటుందని, వాస్తవాలు న్యాయస్థానాల్లోనే వెలుగులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలాకి మాజీ ఎంపీపీ తమ్మినేని భూసనరావు, పేడాడ రమణకుమారి, పెడడా నర్సింగరావు, సీనియర్ న్యాయవాది సింగుపురం మోహనరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు బాగాది నారాయణమూర్తి, దువ్వాడ శ్రీధర్, ఇసాయి వెంకట్రావు, బొడ్డేపల్లి నారాయణమూర్తి, కొంచాడ రాము తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ రైటర్ల ఉద్యమానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మద్దతు

**డాక్యుమెంట్ రైటర్ల ఉపాధిని దెబ్బతీయడానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 396ను రద్దు చెయ్యాలి**




**గుంతకల్లు జూలై 31 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గుంతకల్లు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద డాక్యు మెంట్ రైటర్లు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సిపిఐ ఎంఎల్ న్యూడెమో క్రసీ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ , ఐఎఫ్టియు నగర అధ్యక్షులు రామాంజనే యులు, కార్యదర్శులు రాందాస్ పిడిఎస్యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్ తదితరులు దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. వారు మాట్లాడు తూ డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ పేపర్స్ వెండర్లు, డిటిపి ఆపరేటర్లు ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మంది నిరుద్యోగులు సబ్ రిజిస్టర్ కార్యాలయాల మీద ఆధారపడి జీవనోపాధి పొందుతు న్నారు. వారి జీవనోపాధిని దెబ్బతీయడా నికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 396 జీవోను తీసుకొని రావడం జరిగిన ది. దీని ద్వారా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు చేసి అనుభవము అవగాహన లేని వారిని నియమించి ప్రైవేటు వారి అప్ప చెప్పడంతో వారు అధికార పార్టీ రాజకీయ నాయకుల ప్రోత్స లంతో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడే పరిస్థితి ఉన్నది. దీనివలన ప్రజలకు సంబం ధించిన ఇంటి స్థలాలు, రైతుల భూముల రిజిస్ట్రేష న్లకు రక్షణ ఉండే పరిస్థితి లేదు. ఈ విధానాన్ని ప్రజా స్వామి క వాదులందరూ ముక్తకం ఠంతో వ్యతిరేకించడం జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం అనా లోచిత నిర్ణయాల వలన నిరు ద్యోగులకు ఉపాధి అవకా శాలు కోల్పోవడం ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోవడం జరుగును కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి జీవో నెంబర్ 396 ను వెంటనే రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి, సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో సిబ్బందిని సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటే వాటిని వ్యతిరేకిస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు జిలాన్ నారాయణ సాయి తదితరులు పాల్గొనడం జరిగినది.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**: న్యాయవాదులు బివిఎస్ కృష్ణారెడ్డి, ఆర్. బడే సాబ్**




**గుంతకల్లు జులై 31 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లోక్ అదాలత్ న్యాయవాదులు డిఎస్ కృష్ణారెడ్డి, ఆర్. బడే సాబ్ విద్యార్థులకు తెలిపారు. శు క్రవారం గుంతకల్లు పట్టణంలోని దోని ముక్కల రోడ్డు నందు గల కస్తూరిబా బాలికల కళాశాల నందు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్స వం నూ పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు, జూనియర్ సివిల్ జడ్జ్ భార్గవి ఆదేశాల మేరకు లోక్ అదాలత్ న్యాయవా దులు బివిఎస్ కృష్ణారెడ్డి, ఆర్ బడే సాబ్, విద్యార్థినిలకు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళల అక్రమ రవాణా గురించి, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు గురించి, ఫోక్సో చట్టాలపై అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మీకు ఏ సమస్య అయినా ఉన్నట్లయితే మీ సమస్యను తెల్ల పేపర్ పైన రాసి గుంత కల్లు కోర్టు నందు ఉన్న మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ అయినటు వంటి జడ్జి కి స్వయంగా మీరే ఫిర్యాదు చేయవచ్చా రని ఈ సందర్భంగా తెలిపారు. మీ సమస్యను పరిష్కరించడానికి మండల్ లీగల్ సర్వీస్ మీకోసం కృషి చేస్తుందని సందనంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ రాముడు కళాశాల ప్రిన్సిపల్, కోర్ట్ స్టాప్ పవన్ కుమార్, కిషోర్, కళాశాల టీచర్లు సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

## రూ.3 లక్షల ఎంపీ నిధులతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆముదాలవలస మున్సిపాలిటీ 13వ వార్డులో శు క్రవారం కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు చేపట్టారు. ఈ పనులను టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో రూ.3 లక్షల ఎంపీ నిధుల ద్వారా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు.

## నేడు పొందూరు లో సత్యసాయి బాబా ప్రేమ ప్రవాహిని రథం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**లోక కళ్యాణార్థం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథం నేడు పొందూరు మండలంలో పర్యటించడం జరుగుతుందని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ తెలిపారు. శనివారం మధ్యాహం 1:30 కు పొందూరు కు చేరుకుని ,సత్యసాయి మందిరం నుండి మధ్యాహ్నం 3 గంటలకు మేళతాళాలతో బయలుదేరుతుందని ఆయన పేర్కొన్నారు. ముందుగా అగ్రహారం వీధి , హాస్పిటల్ వీధి , మార్కెట్ రోడ్, నాయుడు వీధి , శ్రీ సైనా వీధి కస్పా వీధి బరంపురం పోస్టాఫీస్ వీధుల గుండా పురవీధులలో రథం తిరుగుతూ మందిరంకు చేరుకుంటుంద న్నారు. ఊరేగింపులో పాల్గొనే మహిళలు కలశం పట్టుకుని వచ్చి తిరువీధి మహోత్సవంలో పాల్గొనాలని సూచించారు.గంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు.

## యువకుడు హత్య



**గుంతకల్లు జూలై 31 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సతీష్ అనే వ్యక్తి హత్యకు గురయినాడని రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ కు వచ్చిన సమాచారం మేరకు రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై బాలముని సంఘటన స్థలానికి చేరుకొని సతీష్ హత్యకు అక్రమ సంబంధమే కారణమని తెలుసుకొని, అప్పటికే మృతి చెందిన సతీష్ మృతదేహాన్ని గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి కొండన్న తెలిపిన వివరాల మేరకు గుంతకల్లు మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన సతీష్ 25 వాసవి పైపుల ఫ్యాక్టరీలో పనిచేసేవాడని, అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ భార్య సుప్రజ తో మూడు సంవత్సరాల నుంచి అక్రసంబంధం పెట్టుకున్నాడని, ఈ విషయం భర్తకు తెలిసి గతంలో భార్యాభర్తలు గొడవ పడి రూరల్ పోలీస్ వరకు వెళ్లి, పోలీసుల సమక్షంలో సర్దిచెప్పి సక్రమంగా కాపురం చేసుకుంటామని తెలిపారు. కానీ సుప్రజా డబ్బు కోసం సతీష్ తో అక్రసంబంధం అలాగే కొనసాగించడంతో భర్త చంద్రశేఖర్ ఈ విషయం తెలుసుకొని చంద్రశేఖర్ తాను వేసుకున్న పథకం ప్రకారం శుక్రవారం సతీష్ ను సుప్రజాతో ఇంటిలోకి పిలిపించుకొని సతీష్ ఇంటిలోకి వచ్చిన తర్వాత చంద్రశేఖర్, సుప్రజ, సతీష్ చాతిపై పిడుగుద్దులు గుద్ది హత్య చేశారునీ తెలిపారు. సతీష్ హత్యపై రూరల్ పోలీసులు విచారణ చేపడుతున్నారు.

# మహిళా ఎస్. ఐ ప్రవల్లిక పై దాడి అమానుషం

- తప్పు చేసిన వ్యక్తికి ములాఖత్ కు వచ్చిన సిఎం జగన్మోహన్ రెడ్డి
- జిల్లాను నాశనం చేసేందుకే జగన్ వచ్చాడు
- మహిళలను అవమానించేలా ప్రవర్తించడం వైసీపీ పార్టీ సంస్కృతికి నిదర్శనం
- ప్రజాస్వామ్యంలో చట్టాలను అడ్డుకునే చోటు లేదు
- రాజకీయాలకు అతీతంగా పోలీసులకు గౌరవం ఇవ్వాలి
- మహిళా ఎస్.ఐ పై వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి తీరు ఖండనీయం
- వైసిపి నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారు
- టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తమ్మినేని సుజాత ,మండల మహిళా అధ్యక్షురాలు ఎన్ని శ్రీదేవి ,




**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**బూర్జ మహిళా ఎస్సై ప్రవల్లిక పట్ల ఆమదాలవలస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి చింతాడ రవికుమార్ ,వైసీపీ నాయకులు ప్రవర్తించిన తీరు అత్యంత దారుణమని, ఇది రాష్ట్ర ప్రజలు తలదించుకునేలా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మినేని సుజాత,మండల మహిళా అధ్యక్షురాలు ఎన్ని శ్రీదేవి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం పట్నంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తప్పు చేసిన వ్యక్తిని సమర్థిస్తూ జగన్మోహన్ రెడ్డి జిల్లాకు రావడం బాధ్యతా రాహితమని విమర్శించారు. జిల్లాను నాశనం చేసేందుకే జగన్మోహన్ రెడ్డి విచ్చేసినట్లు ఉన్నారన్నారు. వైసీపీ నాయకులు నిరంతరం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మహిళలను అవమానించేలా ప్రవర్తించడం ఆ పార్టీ సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు.మహిళల భద్రత గురించి మాట్లాడే వైసీపీ నాయకులు , మహిళా పోలీస్ పై జరిగిన ఈ ఘటనకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలకు భద్రత కల్పించే పోలీస్ వ్యవస్థ పై ఈ తరహా ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. చట్టాన్ని పరిరక్షించే పోలీసులకు రాజకీయాలకు అతీతంగా గౌరవం ఇవ్వాలని కోరారు. మహిళా అధికారిని పట్ల చింతాడ రవికుమార్ వ్యవహరించిన తీరు సమాజానికి మంచి సందేశం కాదని హితువు పలికారు.రాష్ట్రంలో మహిళల గౌరవానికి భంగం కలిగిస్తున్న వైఎస్సార్సీపీ పార్టీ నాయకులకు, వారి రాజకీయాలకు ప్రజలు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆమదాలవలస బార్ ప్రెసిడెంట్ చాపర విజయలక్ష్మీ, కృష్ణాపురం పి. ఎ.సి.ఎస్ చైర్మెన్ సిమ్మ మాధవి ,మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఠాపురం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

**: జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో 375 అర్జీల నమోదుగడువులోగా, శాశ్వత ప్రాతిపదికన సమస్యలను పరిష్కరించాలి అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు: కలెక్టర్ హెచ్చరిక**







**కాకినాడ జిల్లా పిఠాపురం, జూలై 31 (ప్రజా జ్యోతి):**పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గత నాలుగు వారాలుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు' కార్యక్రమం శుక్రవారం నాటితో విజయవంతంగా ముగిసింది.పిఠాపురంలోని 'పాడా' కార్యాలయంలో వరుసగా నాల్గవ వారం నిర్వహించిన ఈ ముగింపు కార్యక్రమానికి పాడా చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాడా ఏపీడీ వసంత మాధవి, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి. వాసుదేవ రావు మరియు ఇతర నియోజకవర్గ స్థాయి అధికారులతో కలిసి ఆయన ప్రజల నుంచి స్వయంగా అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ గత నాలుగు వారాలుగా నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమం లో భాగంగా ప్రజల నుంచి మొత్తం 375 అర్జీలు నమోదయ్యా యని వెల్లడించారు. ఈ దరఖాస్తులన్నింటికీ కేవలం తాత్కాలిక ఉపశమనం కాకుండా, శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం చూపేలా అధికారులు పూర్తి చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి అధికారుల పాత్ర కీలకమని ఆయన గుర్తు చేశారు.

**గడువులోగా పరిష్కారం తప్పనిసరి**

ప్రజలు ఎన్నో ఆశలతో, నమ్మకంతో ప్రభుత్వానికి తమ సమస్యలను విన్నవించుకుంటున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరమైన నిబంధనలకు లోబడి, నిర్దేశిత గడువు లోగా తప్పనిసరిగా పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యాన్ని నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియలో వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సచివాలయ సిబ్బంది మరియు అర్జీదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాట ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నెరవేర్చాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్**




**గుంతకల్లు జులై 31 (ప్రజా జ్యోతి):** రాగులపాడు నుండి గుంతకల్లు నియోజకవర్గంలోకి పిల్ల కాలువలు ద్వారా నీరు అందిస్తామని రైతులకు ఇచ్చిన మాట ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నిలుపుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు తెలిపారు. శుక్ర వారం సిపిఐ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాగులపాడు నుండి గుంతకల్లు నియోజకవర్గంలోకి పిల్ల కాలువల ద్వారా రైతులకు నీరు అందించాలని గత మార్చి నెలలో మున్సిపల్ కార్యాలయం ముందు రైతులు నిరవధిక దీక్ష చేపట్టడం జరిగింది. ఆ దీక్షను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సందర్శించి మూడు నెలల లోపు రాగులపాడు నుండి కాలువల ద్వారా గుంతకల్లు, పామిడి, వజ్రకరూర్ మండలంలోని చెరువులకు, కుంటలకు, చెక్ డ్యాములకు కృష్ణా జలాలు తెచ్చే విధంగా పనులు ప్రారంభిస్తామని, దీక్ష శిబిరంలో రైతులకు వాగ్దానం చేసి దీక్షను విరుగుంపజేశారని, వాగ్దానం చేసి మూడు నెలలు దాటిన ఇంతవరకు రైతులకు నీరు ఇవ్వకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని జగదీష్ అన్నారు. కావున రైతులకు నీరు అందించి ఎమ్మెల్యే మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, ఎఐటియు సి జిల్లా అధ్యక్షులు మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌడ్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బద్వేల్ అంబేద్కర్ భవనానికి సిసి రోడ్డు వేయాలి: సిపిఐ డిమాండ్

**సిపిఐ ఆధ్వర్యంలో భవన పరిశీలన.. ప్రభుత్వంపై విమర్శలు**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనాన్ని సిపిఐ పార్టీ బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మించి బిల్లులు తీసుకోవడానికే పరిమితమయ్యారే తప్ప,భవన అభివృద్ధి గురించి ఎవరూ ఆలోచించలేదని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో గానీ, ప్రస్తుత టిడిపి ప్రభుత్వంలో గానీ వందల కోట్ల నిధులు తెచ్చి బద్వేల్‌ను అభివృద్ధి చేస్తున్నామని చెబుతు న్నారని, అయితే ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ నాయ కుల ఇళ్ల చుట్టుపక్కల, అధికార పార్టీ నాయకుల కాలనీల్లోనే సిసి రోడ్లు వేస్తున్నారే తప్ప, పేదల కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. బద్వేల్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గం అయిన ప్పటికీ ఎస్సీ ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వడం లేదని మండిపడ్డారు. అంబే ద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగబద్ధమైన పదవులు అనుభవిస్తూనే, కనీసం అంబేద్కర్ భవనాన్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సోషల్ వెల్ఫేర్ అధికారులు కూడా అధికార పార్టీలకు తొత్తులుగా మారి భవనాలను పట్టించుకోవడం లేదని, వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు, కమిషనర్ కూర్చొని అంబేద్కర్ భవనానికి సిసి రోడ్డు వేయాలని గతంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ దాన్ని మరిచారని అన్నారు. వెంటనే అంబేద్కర్ భవనానికి సిసి రోడ్డు వేసి, భవనాన్ని వినియోగంలోకి తేవాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెదుల్లపల్లి బాలు, రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మాను యేల్, జిల్లా సమితి సభ్యులు పడిగె వెంకటరమణ, డిహెచ్ఎస్ పట్టణ కార్యదర్శి రమణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జోనల్ కోఆర్డినేటర్ తో భేటీ అయిన గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు జూలై 31 (ప్రజా జ్యోతి):** అనంతపురం, హిందూపురం పార్లమెంట్ తెదేపా జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ పలువు రు తెదేపా ముఖ్యనేతలతో కడప నగరంలోని శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యాలయం నందు మర్యాద పూర్వకం గా కలవడం జరిగింది. అనంతరం తిరుగు ప్రయాణంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డిని జితేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి తాడిపత్రిలోని అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో గుత్తి మండలం మాజీ ఎంపీపీ వీరభద్రయ్య,గుత్తి, పామిడి టౌన్ మాజీ అధ్యక్షులు రవిశంకర్ గౌడ్, జింకల రామకృష్ణ, మాజీ అధ్యక్షులు రంగనాయ కులు, పార్లమెంట్ మహిళా కార్యద ర్శి బండి లక్ష్మీదేవి, గుత్తి మండలం మాజీ క్లస్టర్ ఇన్చార్జిలు మహమ్మద్ అలీ, నెట్టికంటయ్య, మాజీ కౌన్సిలర్లు వైయు రామాంజ నేయులు, యాల్లప్ప, మాజీ గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, వైస్ చైర్మన్ శివయ్య, తెదేపా నాయకురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదపై ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలి

మూడవ ప్రమాద హెచ్చరికకు ముందస్తు చర్యలు వేగవంతం చేయాలి
లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలి
జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్



తోటపల్లి వాగు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



మురుమూరు వద్ద రహదారిపైకి చేరిన గోదావరి వరద నీటితో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

**ఎటపాక, జూలై 31 (ప్రజాజ్యోతి):** గోదావరి నదిలో వరద ఉధృతి గంట గంటకూ పెరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందని, అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు. డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ వరద పరిస్థితులను కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తోడు, తెలంగాణలోని సమ్మక్క బ్యారేజ్ నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో ప్రమాద తీవ్రత పెరుగుతోందన్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

### రహదారులపైకి వరద నీరు -- రాకపోకల నిలిపివేత

ఎటపాక మండల పరిధిలోని భద్రాచలం-కూనవరం ప్రధాన రహదారిపై మురుమూరు వద్ద, అలాగే భద్రాచలం-చర్ల ప్రధాన రహదారి మండల పరిధిలోని కన్నాయిగూడెం, తూరుబాక ప్రాంతాల్లో వరద నీరు రహదారిపైకి చేరడంతో ముందస్తు జాగ్రత్తగా అధికారులు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో నెల్లిపాక-కూనవరం వైపు రహదారిలోని పెట్రోల్ బంకు సమీపంలోకి కూడా వరద నీరు చేరడంతో అధికారులు పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నారు.

### పునరావాస కేంద్రాలకు తరలింపు వైద్య సేవలు సిద్ధం

లోతట్టు గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రమాదం పొంచి ఉన్న ప్రాంతాల ప్రజలకు టామ్‌టామ్ ద్వారా అవగాహన కల్పించి వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ప్రత్యేక ప్రాధాన్యత: గర్భిణులు, వృద్ధులు, దివ్యాంగులు మరియు చిన్నారుల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వైద్య అత్యవసరాలు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంబులెన్స్‌లు, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని, వైద్య సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ హెడ్‌క్వార్టర్స్ వదలి వెళ్లకూడదని స్పష్టం చేశారు.

### పర్యాటక ప్రాంతాలపై నిషేధం నిరంతర పర్యవేక్షణ

వరద ఉధృతి దృష్ట్యా వాగులు, వంకలు దాటే ప్రమాదకర ప్రదేశాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు, నదీ తీర ప్రాంతాలకు సందర్శకులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని, ప్రతి అధికారి క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండి ప్రజల ప్రాణ భద్రతకు పెద్దపీట వేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో చింతూరు డివిజన్ పరిధిలోని ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు, వైద్య ఆరోగ్య, అటవీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన

- అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది రెండేళ్లలో అన్ని రంగాల్లో విశేషమైన పురోగతి
- రెండేళ్ల నమ్మకం , అభివృద్ధి ,సంక్షేమం ఇంటింటా కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ అబ్జర్వర్,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**పెనమలూరు ప్రజాజ్యోతి న్యూస్:**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తుందని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. పెనమలూరు నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్ 4,6 లో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు వివరించే రెండేళ్ల నమ్మకం అభివృద్ధి ,సంక్షేమం డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ అబ్జర్వర్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు పాల్గొన్నారు.గత రెండేళ్ల పాలనలో విద్య వైద్యం మౌలిక సదుపాయాలు ,మహిళా సాధికారిత , రైతు సంక్షేమం సామాజిక భద్రత వంటి పలు రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్ల లో అందిస్తుందన్నారు. ప్రతీ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు తుమ్మల రామ్ కుమార్ మరుపూడి ధన కోటేశ్వర రావు సీనియర్ పార్టీ నాయకులు అనమోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కా వ్యూహాలతో టీపీసీసీ



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ క్షేత్రంలో ముందస్తు వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలు వేడెక్కుతున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పన్నుతున్న రాజకీయ వ్యూహాలను, కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సిద్ధమైంది. రాష్ట్రంలో రాజకీయ ఆధిపత్యం కోసం సాగుతున్న పోరులో బీజేపీ అవలంబిస్తున్న తీరును గమనించిన కాంగ్రెస్ నాయకత్వం, దాన్ని క్షేత్రస్థాయిలోనే ఎదుర్కొనేందుకు సమరశంఖం పూరించింది.ఇందులో భాగంగానే, న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ వేదికగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సమన్వయ కమిటీ అత్యంత కీలకమైన సమావేశాన్ని నిర్వహించింది. పీసీసీ సమన్వయ కమిటీ ఏర్పాటైన సుమారు నాలుగు నెలల తర్వాత మొదటిసారి జరిగిన ఈ భేటీ రాజకీయంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో జరిగిన ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, వంశీచంద్ తదితర అగ్రనేతలు పాల్గొన్నారు. దాదాపు గంటన్నరకు పైగా సాగిన ఈ సమావేశంలో ప్రధానంగా ఓటర్ల నమోదు, ఎస్ఐఆర్, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియను దుర్వినియోగం చేస్తూ, అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఈ ఓట్ల తొలగింపు కుట్రను ఏకగ్రీవంగా తిప్పికొట్టాలని కమిటీ నిర్ణయించింది. ప్రస్తుతం ఈ సవరణ ప్రక్రియ రాష్ట్రంలో 50 నుండి 60 శాతం మేర పూర్తయిందని, రాబోయే రెండు మూడు రోజుల్లో మొదటి దశ పూర్తిగా ముగియనుందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన ఏ ఒక్క పౌరుడూ ఓటు హక్కును కోల్పోకుండా చూసేందుకు క్షేత్రస్థాయిలో ఉన్న 36 వేల మంది బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.నాఖీ ప్రక్రియ ముగిసే వరకు పార్టీ ముఖ్య నేతలు, డిసిసిలు, మండల స్థాయి నాయకులు ఎలాంటి ఇతర పనులూ పెట్టుకోకుండా పూర్తిస్థాయిలో దీనిపైనే దృష్టి సారించాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియలో మందకొడిగా వ్యవహరించిన కొందరు పార్టీ ఇన్చార్జులు, ఎమ్మెల్యేలు, బీఎల్ఏల తీరుపై సమావేశంలో మీనాక్షి నటరాజన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. నిర్లక్ష్యం వహించే వారిపై రివ్యూ జరిపి, పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం కాంగ్రెస్ కఠిన వైఖరికి నిదర్శనం.పార్టీ యంత్రాంగం- ప్రభుత్వం మధ్య మెరుగైన సమన్వయం సాధించడం కోసం ప్రతి రెండు నెలలకోసారి పీసీసీ సమన్వయ కమిటీ భేటీ కావాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాబోయే ఖమ్మం-వరంగల్-నల్గొండ, హైదరాబాద్-రంగారెడ్డి -మహబూబ్ నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ రెండు స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా జిల్లాల ఇన్చార్జిలు, జిల్లా పీసీసీలతో కూడిన ముగ్గురు సభ్యుల నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి నివేదికల ఆధారంగా ముందుకు సాగాలని నిర్ణయించారు.మొత్తానికి, ఓటర్ల జాబితా పరిరక్షణ నుండి ఎన్నికల వ్యూహాల వరకు కాంగ్రెస్ వేస్తున్న ఈ అడుగులు రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ దూకుడుకు అడ్డుకట్ట వేయడమే కాకుండా, రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయనున్నాయని స్పష్టమవుతోంది.


## ఆగష్టు 15 లోపు వరి పంటకు ఫసల్ భీమా నమోదు చేసుకోవాలి

- ఎకరానికి రూ.160 ప్రీమియం చెల్లించి పంట భీమా రక్షణ పొందాలి
- పి. ఏ.సి.ఎస్ సి.ఈ.ఓ వై పాపినాయుడు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకంలో భాగంగా వరి పంట సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా పంట భీమా నమోదు చేసుకోవాలని పి. ఏ.సి.ఎస్ సి.ఈ.ఓ వై పాపినాయుడు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద వరి పంటకు ఎకరానికి రూ. 160 ప్రీమియం మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని ,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రాప్ లోన్ రెన్యువల్ చేయించుకున్న ప్రతీ రైతు ఆగస్టు 15 లోపు ఫసల్ భీమా చెల్లించి తమ పంటను బీమా పరిధిలోకి తీసుకురావాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు , భారీ వర్షాలు , వరదలు ,కరువు వంటి అనుకోని పరిస్థితుల్లో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతీ రైతు పథకంలో నమోదు అయ్యేందుకు ఆధార్ కార్డు , వన్ బి,విన్ నెంబర్ తో పి. ఈ.సి.ఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి.



**ముత్తుకూరు ,జూలై 31 (ప్రజా జ్యోతి)** తాళ్లపూడి గ్రామంలో షేక్ షఫీ (47) అనే వ్యక్తి శుక్రవారం గుండెపోటు కారణంగా మరణించారు. మృతి చెందిన వ్యక్తి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఖాదర్ బాషా తనయుడు. ఈ సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## శాకంబరీ దేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



**దువ్వూరు,జులై31 ( ప్రజా జ్యోతి )** ఆషాడ మాసం సందర్భంగా దువ్వూరు మండల కేంద్రంలోని శ్రీ మరకత సహిత వాసవి కన్యకాపరమేశ్వరి ఆళయంలో అమ్మవారు శాకాంబరీ దేవి అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనం మిచ్చారు.శాకాంబరీ దేవి అలంకారం విశిష్టత ఆషాఢ మాసంలో (ముఖ్యంగా ఆషాఢ పౌర్ణమి సందర్భంగా) నిర్వహించే ఈ ప్రత్యేక అలంకరణ.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దువ్వూరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు,ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై నాగ కీర్తన



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 31 (ప్రజా జ్యోతి)**బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం ఎస్.ఐ. నాగ కీర్తన ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక తనిఖీలను ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. నాగ కీర్తన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నిర్లక్ష్యం వీడి ప్రాణ రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ (ఆర్ సి), డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర అన్ని రకాల చెల్లుబాటు అయ్యే పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని స్పష్టం చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. అదేవిధంగా అక్రమ రవాణా, గంజాయి, మద్యం తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచామని, అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దిగుబడి ఆధారిత పంటల బీమా పొడిగింపు



**దువ్వూరు,జులై31 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు రైతులు అందరికీ ప్రధానమంత్రి ప్రజల బీమా యోజన దిగుబడి ఆధారిత పంటలు ఆగస్టు 15 వరకు ప్రభుత్వం గడువు పెంచిన్నట్లు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అమర్ నాధ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ యొక్క అవకాశాన్ని మినుము, జొన్న, ఉల్లి, పసుపు, కంది పంటలకు రైతులు పంటల బీమా నమోదు చేసుకోవాలని కోరారు.

# ఎల్ నినో నేపథ్యంలో కేవీకే బనవాసిలో మెగా కిసాన్ మేళా






**ఏమ్మిగనూరు, జులై 31 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ శాఖ, కర్నూలు జిల్లా మరియు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సహకారంతో ఎల్ నినో నేపథ్యంలో మెగా కిసాన్ మేళా కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావం, బెట్ట పరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన పంట యాజమాన్య పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటలు, నీటి సంరక్షణ చర్యలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతులకు వివిధ వ్యవసాయ సాంకేతికతలను ప్రత్యక్షంగా పరిచయం చేసేందుకు వ్యవసాయ, ఉద్యాన, ఆత్మ, ఏరువాక మరియు కేవీకే ఆధ్వర్యంలో వివిధ ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేశారు. పంటల సాగు పద్ధతులు, బెట్ట పరిస్థితుల్లో చేపట్టాల్సిన యాజమాన్య చర్యలు, ప్రత్యామ్నాయ పంటలు, విత్తనాలు, సస్యరక్షణ, పోషక యాజమాన్యం, నీటి సంరక్షణ పద్ధతులు తదితర అంశాలపై స్టాల్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.డా. శారద జయలక్ష్మిదేవి, ఏరువాక కోఆర్డినేటర్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపిక, విత్తే సమయం మరియు పంట యాజమాన్య చర్యలను చేపట్టాలని సూచించారు. బెట్ట పరిస్థితుల్లో నేలలో తేమను సంరక్షించే పద్ధతులు పాటించడంతో పాటు పంటల దశను బట్టి శాస్త్రవేత్తల సిఫారసుల మేరకు పోషకాలు, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వివరించారు. బాలాజీ నాయక్, డి.డి.ఏ., ఆత్మ మాట్లాడుతూ, ఎల్ నినో నేపథ్యంలో వర్షపాతంలో అనిశ్చితి, దీర్ఘకాలిక బెట్ట పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తల సూచనలను పాటించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు తక్కువ నీటితో సాగయ్యే, స్వల్పకాలిక పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, పథకాల సమాచారాన్ని అందించడంలో ఆత్మ ద్వారా నిరంతరం సహకారం అందిస్తామని తెలిపారు.రాజా కృష్ణారెడ్డి, డి.హెచ్.ఓ. మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల్లో రైతులు తక్కువ నీటి అవసరం కలిగిన ఉద్యాన పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. డ్రిప్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను వినియోగించి నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని, ఉద్యాన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న సాంకేతిక సహాయం, పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డా. కె. రాఘవేంద్ర చౌదరి, సీనియర్ సైంటిస్ట్ & హెడ్, కేవీకే బనవాసి మాట్లాడుతూ, ఎల్ నినో నేపథ్యంలో రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలను మార్చుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను బెట్ట నుంచి కాపాడేందుకు తేమ సంరక్షణ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు ఆలస్యమైన ప్రాంతాల్లో స్వల్పకాలిక, బెట్టను తట్టుకునే రకాలు మరియు ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. కేవీకే ద్వారా రైతులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు, సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్తలు, ఆత్మ సిబ్బంది, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను రైతులు సందర్శించి వివిధ సాంకేతిక అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతులు తమ పంటల్లో ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా, వాటికి అనుగుణంగా శాస్త్రీయ సూచనలు, సలహాలు తెలిపారు.

# ఆగస్టు 1 నుంచి 'నవోత్సవాలు' జయప్రదం చేయండి

**ఏఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పిలుపు**
**ఆగస్టు 1 నుంచి 9 వరకు గ్రామీణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు**

**ఎటపాక, జులై 31 (ప్రజాజ్యోతి):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రతి ఆదివాసీ గూడెంలో 'నవోత్సవాలు' ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పిలుపునిచ్చారు. ఎటపాకలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదివాసుల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ చట్టాలపై అవగాహన కల్పించడం, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే ఈ నవోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గత 11 సంవత్సరాలుగా ఏఎస్పీ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 9 వరకు నవోత్సవాలను నిరంతరంగా నిర్వహిస్తూ ఆదివాసీ సమాజంలో చైతన్యం తీసుకువస్తున్నామని చెప్పారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గుర్తించడానికి గల నేపథ్యం, ఆదివాసుల అస్తిత్వం, హక్కులు, జీవన విధానంపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రకటించిన "ఆదివాసీ మంత్రసానులను గౌరవించడం -- జీవనం, శ్రేయస్సుకు రక్షణ" అనే అంశాన్ని ప్రధానంగా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తరతరాలుగా గూడెంలలో సాంప్రదాయ వైద్యం అందిస్తూ గర్భిణులు, బాలింతలకు సేవలందిస్తున్న మంత్రసానుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఆదివాసీ బాధ్యత అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఆదివాసీ గూడెంలో ఆదివాసీ జెండాను ఎగురవేసి నవోత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన కోరారు. చట్టాల పరిరక్షణ, హక్కుల సాధన, విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో ఆదివాసీ యువత ముందుకు రావాలని, ఇందుకు ఈ తొమ్మిది రోజుల కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకులు పోడియం అశోక్ కుమార్, సొందే ఎడమయ్య, రాజు, పోడియం వెంకటేశ్వర్లు, తెల్లం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



**నవోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఏఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, నాయకులు**

# 18 ఏళ్ల భూ సమస్యకు పరిష్కారం..
# రైతుకు ఆన్‌లైన్ అడంగల్ అందజేత






**ఎమ్మిగనూరు గోనెగండ్ల, జులై 31(ప్రజా జ్యోతి):** ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా గోనెగండ్ల మండల కేంద్రంలోని బాషా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో బైలుప్పల గ్రామానికి చెందిన దాసరి జాంబయ్యకు సంబంధించిన 18 ఏళ్ల భూ సమస్యకు పరిష్కారం లభించింది.బైలుప్పల గ్రామం, సర్వే నంబర్ 403లోని 2.70 ఎకరాల వారసత్వ భూమి గత 18 సంవత్సరాలుగా పొరపాటున ఇనాం భూమిగా నమోదై ఉండటంతో జాంబయ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై స్పందించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులు రికార్డులను సరిచేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా రైతు జాంబయ్యకు ఆన్‌లైన్ అడంగల్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాసరి జాంబయ్య మాట్లాడుతూ, 18 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తన భూ సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి - సంక్షేమం...పేరిట ఇంటింటి ప్రచారం

**దువ్వూరు జులై 31 ( ప్రజా జ్యోతి )** 'రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' పేరుతో నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం శుక్రవారం దువ్వూరు మండల కేంద్రంలోని 22 పోలింగ్ బూత్ పరిధిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గడిచిన రెండేళ్లలో కూటమి సర్కార్ అందించిన ప్రగతి కరపత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం,స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం,దీపం-2 ఉచిత గ్యాస్,అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మరియు మత్స్యకార వికాసం ద్వారా చేకూరిన ప్రయోజనాలను ప్రజలకు వివరంగా వెల్లడించారు.తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో శెట్టి నాగరాజు,గడ్డం ప్రసాద్, ఈపూరి సత్య నారాయణ, నాగేశ్వరావు, కొట్టె శేషు,కొండయ్య మరియు మైనారిటీ నాయకులు తహర్ హుస్సేన్, ఏకోపల్లె గౌస్ బాషా, బందే ఖాన్, బాష మొద్దీన్, సయ్యద్ బాష, చిరాకి షరీఫ్,గుల్లకుంట ఖాదర్,అర్షద్ పాల్గొన్నారు.



## ప్రత్తిపాడు మినర్వా లోకాలేజీ ఉద్యోగమేల



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (జూలై 31)** దివిస్ లేబరేటరస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మినర్వా డిగ్రీ కాలేజ్ ఆవరణలో ఉద్యోగ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మినర్వా విద్యార్థులు, మరియు ఇతరులు సుమారు 60 మంది పాల్గొన్నారు. ఇందులో మినర్వా పూర్వపు విద్యార్థులు ఐదుగురుకి, మొత్తం 36 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని మినర్వా విద్యా సంస్థల చైర్మన్ మురలీకృష్ణ , మినర్వా డిగ్రీ ప్రిన్సిపల్ హరిబాబు, దివిస్ లేబరేటరీ లిమిటెడ్ అధికారులు, పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల కోసమే సీపీఎం బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తోంది: బీజేపీ నాయకుడు ఉయిక రత్తయ్య

**"పెద్దార్కూర్ పంచాయతీ కాంట్రాక్టు పనుల కోసమే స్పెషల్ ఆఫీసర్‌పై ఆరోపణలు**
**పాయం వెంకయ్యపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని మాజీ సర్పంచ్‌కు హెచ్చరిక**
**1/70, 10 టీవీ అంశాలపై సీపీఎం సమాధానం చెప్పాలని డిమాండ్**



**కూనవరం, జులై 31:** ప్రజా జ్యోతి పెద్దార్కూర్ పంచాయతీలో కాంట్రాక్టు పనులను తన బినామీకి అప్పగించాలనే ఉద్దేశంతోనే సీపీఎం నాయకులు స్పెషల్ ఆఫీసర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ నాయకుడు ఉయిక రత్తయ్య ఆరోపించారు. పదవీకాలం ముగిసినప్పటికీ మాజీ సర్పంచ్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ నాయకుడు పాయం వెంకయ్యపై అనుచిత పదజాలంతో వ్యక్తిగత విమర్శలు చేయడం ఖండనీయమని అన్నారు. అలాగే 10 టీవీ పేరుతో ప్రజలను మోసం చేసి వసూలు చేసిన డబ్బులపై సీపీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం పేరుతో శబరి కొత్తగూడెం గ్రామంలో గిరిజనేతరులను బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయలేదా అని ప్రశ్నించారు. శ్రీరామగిరి ప్రాంతంలో గిరిజనేతరుల నుంచి భూములను తీసుకుని వాటిని ఇతరులకు పంచడం సీపీఎం చిత్తశుద్ధికి నిదర్శనమా అని నిలదీశారు. పాయం వెంకయ్య ప్రజా సమస్యలపై చేసిన పోరాటాల గురించి ముందుగా తెలుసుకుని మాట్లాడాలని, సొంత పంచాయతీ పరిపాలనలో విఫలమై ఇతరులపై ఆరోపణలు చేయడం మానుకోవాలని మాజీ సర్పంచ్‌కు ఉయిక రత్తయ్య సూచించారు.

## వైసిపి మండల యూత్ ప్రెసిడెంట్ గా దొర్నిపాటి ఇజాజ్:



**నంద్యాల (శిరివెళ్ల) ప్రజాజ్యోతి,:జులై=31** శిరివెళ్ల : - యువకులు ఉత్సాహవంతులు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే జగనన్న సైనికులు గంగుల వీరాభి మాని అయినటువంటి దొర్నిపాటి ఇజాజ్ గారిని శిరివెళ్ల మండల యూత్ ప్రెసిడెంట్ గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఈ సందర్భంగా శిరివెళ్ల మైనారిటీ కోటలో బలమైన వర్గం నుండి యువకుడిని యూత్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం పట్ల యువకుల్లో ఆనందోత్సవాలు వెల్లువెత్తుతాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గాని ప్రతిపక్షంలో ఉన్న నేటి పరిస్థితుల్లో గాని పార్టీ పిలుపును అందుకొని కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఇజాజ్ సఫలీకృతం అయినట్లు పార్టీ గుర్తించి యూత్ ప్రెసిడెంట్ గా సముచిత స్థానం కల్పించిందని శిరివెళ్ల మండల యూత్ తెలియజేశారు. ఈ సందర్భంగా దొర్నిపాటి ఇజాజ్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి గారి ఆదేశాల మేరకు తనకు మండల యూత్ ప్రెసిడెంట్ గా పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నంద్యాల : శ్రీశైలం దేవస్థానంలో ఆగస్టు 13 నుంచి సెప్టెంబర్ 15 వరకు శ్రావణ మాసోత్సవాలు



**నంద్యాల :జులై=31 ప్రజాజ్యోతి** శ్రావణ మాసోత్సవాల్లో శని, ఆది, సోమవారం రోజుల్లో ఆర్జిత సేవలు నిలుపుదల శ్రావణ మాసోత్సవాల్లో శుక్ర, శని, ఆదివారం స్పర్శ దర్శనానికి అవకాశం మిగతా రోజుల్లో యథావిధిగా ఆర్జిత సేవలు, స్పర్శ దర్శనాలు శ్రీశైలం వెబ్‌సైట్, మన మిత్ర వాట్సాప్ ద్వారా బుకింగ్‌కు అవకాశం శ్రీశైలం దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు

## బిజినెస్

### దేశ సరిహద్దు జిల్లాల బ్యాంకులకు ఆర్‌బీఐ కీలక ఆదేశాలు




దేశంలో నకిలీ కరెన్సీ చలామణిని అరికట్టేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) మరో కీలక నిర్ణయం తీసుకుంది. పొరుగు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న జిల్లాల్లోని అన్ని బ్యాంకు శాఖల్లో నోట్ల ప్రామాణికతను పరిశీలించే (అథెంటికేషన్), వేరుచేసే (సార్టింగ్) యంత్రాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. నకిలీ నోట్లను గుర్తించడంలో కొన్ని బ్యాంకుల పనితీరు సంతృప్తికరంగా లేదని గమనించిన ఆర్‌బీఐ, ఈ మేరకు నూతన సర్క్యులర్‌ను విడుదల చేసింది. బ్యాంకులకు వచ్చే ప్రతి నోటు ప్రామాణికతను యంత్రాల ద్వారా విధిగా నిర్ధారించుకోవాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఒకవేళ నకిలీ నోటును గుర్తిస్తే, దాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగదారుడికి తిరిగి ఇవ్వకూడదని లేదా బ్యాంకులోనే ధ్వంసం చేయకూడదని తేల్చిచెప్పింది. గుర్తించిన నకిలీ నోట్ల వివరాలను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులకు నివేదించాలని సూచించింది. ఈ నిబంధనల అమలులో భాగంగా, బ్యాంకుల్లో నగదు లావాదేవీలు నిర్వహించే ప్రతి ఉద్యోగికి అసలు నోట్ల భద్రతా ఫీచర్లపై సమగ్ర శిక్షణ ఇవ్వాలని ఆర్‌బీఐ ఆదేశించింది. ఈ శిక్షణ ప్రక్రియను 2026 అక్టోబర్ 31 నాటికి పూర్తి చేయాలని గడువు విధించింది. నకిలీ నోట్లపై నిఘా ఉంచేందుకు ఏర్పాటు చేసిన 'ఫోర్జ్డ్ నోట్ విజిలెన్స్' (ఎఫ్ఎన్‌వీ) సెల్స్ ద్వారా డేటాను విశ్లేషించి, నకిలీ కరెన్సీ ఎక్కువగా చలామణి అవుతున్న ప్రాంతాలను (హాట్‌స్పాట్‌లు) గుర్తించాలని పేర్కొంది. బ్యాంకులో ఎవరైనా నకిలీ నోటు అందజేస్తే, దానిపై స్టాంప్ వేసి, సదరు వ్యక్తికి నిర్దేశిత నమూనాలో రసీదు ఇవ్వాలని ఆర్‌బీఐ తెలిపింది. ఈ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని బ్యాంకు శాఖల్లో వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. ఈ పటిష్ట చర్యల ద్వారా నకిలీ కరెన్సీని గుర్తించి, నివేదించే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆర్‌బీఐ లక్ష్యంగా పెట్టుకుంది.

### ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులకు రివార్డుగా నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్

ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్.. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌తో జట్టు కట్టింది. తన ప్లస్ లాయల్టీ మెంబర్లకు నెట్‌ఫ్లిక్స్ మొబైల్‌ప్లాన్‌ను ఉచితంగా అందించనుంది. నెలవారీ షాపింగ్ ఆధారంగా ఈ రివార్డును ఇవ్వనుంది. ఆగస్టు 1 నుంచి కొత్త రివార్డు ప్రోగ్రామ్‌ను ప్రారంభించనుంది. ఒక క్యాలెండర్ నెలలో నాలుగు సార్లు రూ.299, లేదా అంతకంటే ఎక్కువ మొత్తం షాపింగ్ చేసిన వినియోగదారులకు ఈ మొబైల్ ప్లాన్ ఉచితంగా లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో ఆర్డర్లకు ఇది వర్తిస్తుంది. నాలుగో ఆర్డర్ పూర్తయిన నాటి నుంచి 30 రోజుల పాటు మొబైల్ ప్లాన్ చెల్లుబాటు అవుతుంది. ఆ తదుపరి నెల కూడా నిర్ణీత ఆర్డర్ల విలువ దాటగానే నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను అన్‌లాక్ చేయొచ్చు. ప్రతి నెలా 4 ఆర్డర్లు పూర్తి చేయడం ద్వారా ఈ ప్రయోజనాన్ని ఉచితంగా కొనసాగించొచ్చు. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు కానివారూ ఈ ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందుకోసం 12 నెలల వ్యవధిలో 15 ఆర్డర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడే ప్లస్ మెంబర్‌షిప్‌కి అర్హత సాధిస్తారు. అయితే, మొబైల్ ప్లాన్‌లో ఒక మొబైల్/టాబ్లెట్‌లో ఏదో ఒకదాంట్లో మాత్రమే చూసేందుకు వీలవుతుంది.

# ఒక్కరోజులో రూ.39 లక్షల కోట్లు..
# మైక్రోసాఫ్ట్ సంచలనం!



టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ షేర్ మార్కెట్లో సరికొత్త రికార్డు సృష్టించింది. కంపెనీ షేర్లు ఒక్క ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 15.5 శాతం దూసుకెళ్లడంతో.. మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ దాదాపు 450 బిలియన్ డాలర్లు (సుమారు రూ.39 లక్షల కోట్లు) పెరిగింది. ఒకే రోజులో ఏ లిస్టెడ్ కంపెనీ సాధించని స్థాయిలో మార్కెట్ క్యాపిటలైజేషన్ పెరగడం ఇదే తొలిసారి. గతంలో ఎన్విడియా నెలకొల్పిన సుమారు 441 బిలియన్ డాలర్ల రికార్డును మైక్రోసాఫ్ట్ అధిగమించింది. మైక్రోసాఫ్ట్ షేర్లలో ఈ భారీ ర్యాలీకి ప్రధాన కారణం కంపెనీ ప్రకటించిన బలమైన త్రైమాసిక ఫలితాలే. జూన్‌తో ముగిసిన 2026 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 18 శాతం పెరిగి 90 బిలియన్ డాలర్లకు చేరింది. ముఖ్యంగా క్లౌడ్ విభాగం 'అజూర్' అంచనాలను మించి వృద్ధిని నమోదు చేయడం ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచింది.

**అజూర్ వృద్ధి 43 శాతం**

మైక్రోసాఫ్ట్‌కు కీలక ఆదాయ వనరుగా మారిన అజూర్ క్లౌడ్ సేవల ఆదాయం నాలుగో త్రైమాసికంలో ఏడాది ప్రాతిపదికన 43 శాతం పెరిగింది. ఇది మార్కెట్ అంచనాలను అధిగమించింది. అంతేకాదు, వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో అజూర్ వృద్ధి దాదాపు 45 శాతంగా ఉండొచ్చని కంపెనీ అంచనా వేసింది. దీంతో కృత్రిమ మేధ (ఏఐ) సేవలకు సంస్థలు భారీగా ఖర్చు చేయడం కొనసాగిస్తున్నాయనే సంకేతం ఇన్వెస్టర్లకు లభించింది. మరో కీలక మైలురాయిగా.. అజూర్ వార్షిక ఆదాయం తొలిసారిగా 100 బిలియన్ డాలర్లను దాటింది. మైక్రోసాఫ్ట్ క్లౌడ్ మొత్తం వార్షిక ఆదాయం కూడా 200 బిలియన్ డాలర్ల స్థాయిని అధిగమించింది. దీంతో కంపెనీ భారీగా చేస్తున్న డేటా సెంటర్లు, చిప్‌లు, ఏఐ మౌలిక సదుపాయాల పెట్టుబడులు కేవలం ఖర్చులుగానే మిగలకుండా ఆదాయాన్ని సృష్టిస్తున్నాయనే అభిప్రాయం బలపడింది. జూలై 30న ర్యాలీ అనంతరం మైక్రోసాఫ్ట్ మార్కెట్ క్యాపిటలైజేషన్ సుమారు 3.35 ట్రిలియన్ డాలర్లకు చేరింది. తాజా మార్కెట్ డేటా ప్రకారం ఎన్విడియా సుమారు 5 ట్రిలియన్ డాలర్లకు పైగా మార్కెట్ విలువతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

## మా ఏఐ మోడల్.. 3 కంపెనీలను హ్యాక్ చేసింది




క్లాడ్ చాట్‌బాట్ సృష్టికర్త, ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఆంత్రోపిక్ సంచలన విషయాన్ని బయటపెట్టింది. టెస్టింగ్ దశలో ఉన్న తమ ఏఐ మోడళ్లు పొరపాటున మూడు ఇతర కంపెనీల నెట్‌వర్క్‌లలోకి ప్రవేశించి హ్యాక్ చేశాయని ప్రకటించింది. తమ ఏఐ వ్యవస్థ ఇంకో ఏఐ కంపెనీ మోడల్‌ను హ్యాక్ చేసిందని చాట్‌జీపీటీ రూపకర్త ఓపెన్‌ఏఐ ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో.. తాము కూడా అప్రమత్తమై సైబర్‌సెక్యూరిటీ సమీక్ష చేపట్టినట్లు తెలిపింది. రికార్డులు పరిశీలిస్తుండగా.. ఈ ఏడాది ప్రారంభంలో హ్యాకింగ్ జరిగినట్లు గుర్తించామంది. హ్యాంకింగ్ వల్ల ప్రభావితమైన సంస్థలను తాము ఇప్పటికే సంప్రదించామని ఆంత్రోపిక్ వెల్లడించింది. అయితే వాటి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఆయా సంస్థలు బలహీనమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం వల్ల వాటి మౌలిక సదుపాయాలను క్లాడ్ దెబ్బతీసిందని పేర్కొంది. ఇది దురుద్దేశంతో చేసిన పని కాదని.. ఒక మోడల్ సామర్థ్యం ఏమిటో తెలియాలంటే దానిని విడుదల చేయడానికి ముందు భద్రతా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది. ఆ సమయంలో అనుకోకుండా ఈ సైబర్ భద్రత ఘటన చోటుచేసుకున్నట్లు వివరించింది. దీంతో అత్యాధునిక ఏఐ మోడళ్లతో సైబర్ భద్రతకు సవాళ్లు ఏర్పడవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# చీఫ్ సెలెక్టర్ రేసులో అశ్విన్..
# వరల్డ్‌కప్ ముందే బాధ్యతలు చేపట్టేనా!

వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ కంటే ముందు చీఫ్ సెలెక్టర్‌గా సేవలందిస్తున్న అజిత్ అగార్కర్ పదవీకాలం ముగియనుంది. సెప్టెంబర్‌తో అగార్కర్ కాలపరిమితి పూర్తి కానున్నందున తదుపరి ప్రధాన సెలెక్టర్ ఎవరు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆశావహులు చాలామందే ఉన్నప్పటికీ మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ రేసులో అందరికంటే ముందున్నాడనే కథనాలు వస్తున్నాయి. బీసీసీఐ కూడా అగార్కర్ స్థానంలో మాజీ ఆఫ్ స్పిన్నరైన యశ్‌కు బాధ్యతలు అప్పగించనుందనే వార్తలు నెట్టింట వైరలవుతున్నాయి. సీనియర్లను పక్కన పెట్టేసి.. కుర్రాళ్లకు పెద్దపీట వేయడంతో పాటు స్క్వాడ్ ఎంపిక కూడా అస్సలు బాగుండడం లేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్. ఇటీవల ఐర్లాండ్, ఇంగ్లండ్ గడ్డపై టీ20 సిరీస్ ఓటమితో హెడ్‌కోచ్ గౌతం గంభీర్, ప్రధాన సెలెక్టర్ అగార్కర్ పనితీరపై విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో, పదవీకాలం ముగింపు దశలో ఉన్న గవార్కర్‌ను పొడిగిస్తారా? లేదా? అనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా.. అప్పుడే అగార్కర్ వారసుడు ఎవరు? అనే చర్చ మొదలైంది. ఎందుకంటే.. మరో నెల రోజుల్లో(సెప్టెంబర్) చీఫ్ సెలెక్టర్‌గా అగార్కర్ పదవీకాలం ముగియనుంది. దాంతో, కాబోయే ప్రధాన సెలెక్టర్ ఎవరు? పోటీలో ఎవరెవరు ఉన్నారు? అనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.



అగార్కర్ అనంతరం మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ ప్రధాన సెలెక్టర్ పదవిని చేపట్టే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే వన్డే ప్రపంచకప్ 2027 ముందే అశ్విన్ నియామకం జరుగుతుందని ఆన్‌లైన్‌లో కథనాలు వస్తున్నాయి. దాంతో.. ఒక్కసారిగా అశ్విన్ ఎక్స్‌లో ట్రెండ్ అవుతున్నాడు. రిటైర్మెంట్ అనంతరం సొంత యూట్యూబ్ ఛానెల్లో క్రికెట్ విశ్లేషణలు చేస్తున్న స్పిన్ దిగ్గజం మాత్రం ఈ వైరల్ వార్తలపై స్పందించలేదు. బీసీసీఐ సైతం అగార్కర్ మార్పుపై ఎలాంటి ప్రకటన ఇంకా చేయలేదు.

### భారత్‌కు తొలిసారి విచ్చేస్తున్న బ్రెజిల్.. కోల్‌కతాలో ఫ్రెండ్లీ మ్యాచ్..!



సాకర్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఊహించినట్టుగానే బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టు భారత పర్యటన ఖరారైంది. ఆ దేశ సీనియర్ టీమ్ మొట్టమొదటిసారి ఇండియాకు రానుంది. ఫుట్‌బాల్‌ను అమితంగా ఇష్టపడే కోల్‌కతావాసులను అలరించేందుకు సాల్ట్ లేక్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనుంది బ్రెజిల్ జట్టు. అక్టోబర్‌లో బ్లూ టైగర్స్‌తో ఈ మ్యాచ్ విషయాన్ని శుక్రవారం బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య అధికారికంగా వెల్లడించింది. ఫిఫా వరల్డ్‌కప్ జోష్ ముగిసినా.. భారత్‌లో మళ్లీ ఫుట్‌బాల్ సందడి మొదలవ్వనుంది. మేటి జట్లలో ఒకటైన బ్రెజిల్ అక్టోబర్‌లో ఇండియాకు వస్తోంది. భారత జట్టుతో మ్యాచ్ కోసం ఆ దేశ సీనియర్ జట్టు రావడం ఖరారైందని బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య వెల్లడించింది. ఫుట్‌బాల్ అంటే పడిచచ్చే జనమున్న కోల్‌కతాలో అక్టోబర్ 3వ తేదీన బ్లూ టైగర్స్‌ను బ్రెజిల్ ఢీకొట్టనుంది. 'ది గోట్ ఇండియా టూర్' పర్యటనలో లియోనల్ మెస్సీ బృందం అభిమానులతో మమేకమైన సాల్ట్ లేక్ మైదానంలో ఈ మ్యాచ్ జరగనుంది. 'బ్రెజిల్ జాతీయ జట్టు షెడ్యూల్ కొనసాగుతోంది. ఆస్ట్రేలియాతో ఫ్రెండ్లీ మ్యాచ్ అనంతరం మా తర్వాతి అడుగు భారత్‌లో. మా ఫుట్‌బాల్ చరిత్రలో అదొక మరపురాని అధ్యాయం కానుంది. అక్టోబర్ 3వ తేదీన భారత గడ్డపై బ్రెజిల్ టీమ్ మొట్టమొదటి మ్యాచ్ ఆడనుంది. ఇందుకు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియం వేదిక కానుంది. ఏళ్ల తరబడి బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టుకు భారీగా అభిమానులున్న కోల్‌కతాలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడడం చాలా ప్రత్యేకం కానుంది. ఈ పర్యటన కోసం మేము ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాం. మిమ్మల్ని కోల్‌కతాలో కలుస్తాం' అని సీబీఎఫ్ ఒక ప్రకటనలో పేర్కొంది. నెయ్‌మర్ సారథ్యంలోని బ్రెజిల్ ఫిఫా వరల్డ్‌కప్ 2026లో నాకౌట్ దశలోనే వెనుదిరిగిన విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

### శతక్కొట్టిన లంక బ్యాటర్.. చిత్తుగా ఓడిన పాకిస్తాన్





సొంతగడ్డపై శ్రీలంక మహిళల జట్టు గర్జించింది. దంబుల్లా వేదికగా జరిగిన తొలి టీ20లో శ్రీలంక ఓపెనర్ ఇమేషా దులాని (64 బంతుల్లో 101 నాటౌట్) అజేయ సెంచరీ చేయడంతో పాకిస్తాన్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. ఇమేషాకు తోడుగా కెప్టెన్ చమేరి ఆటపట్టు (22 బంతుల్లో 39) రాణించడంతో పాక్ విధించిన 177 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. పాక్ బౌలర్లలో నష్రా సంధు 2 వికెట్లు తీసింది. కాగా తన టీ20 కెరీర్‌లో తొలి సెంచరీ సాధించి ఇమేషా దులాని లంక తరఫున టీ20 క్రికెట్‌లో సెంచరీ సాధించిన రెండో మహిళా క్రికెటర్‌గా నిలిచింది. ఇంతకముందు 2024లో మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో చమేరి ఆటపట్టు (119 నాటౌట్) లంక తరఫున శతక్కొట్టిన తొలి వుమెన్ బ్యాటర్‌గా నిలిచింది. సమరవిక్రమ (86 నాటౌట్, 2024లో ఐర్లాండ్‌పై) మూడో స్థానంలో ఉంది. అంతకముందు తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ వుమెన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. ఓపెనర్లు షావాల్ జుల్ఫికర్ (41 బంతుల్లో 63) అర్ధసెంచరీ చేయగా, మునీబా అలీ (24 బంతుల్లో 42) రాణించింది. ఎమన్ నసీర్ (21), అయేషా జఫర్ (17) పర్వాలేదనిపించారు. లంక బౌలర్లలో కవిషా దిల్హారి 2 వికెట్లు తీయగా, కాయా కవింది, సుగందిక, చమోడి ప్రబోద తలా ఒక వికెట్ తీశారు. ఇరుజట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ ఆదివారం జరగనుంది.




## త్రేత యుగంలో డిజైనర్ బ్లౌజ్‌లు,,
## 'రామాయణం' ట్రైలర్‌పై సోషల్ మీడియాలో చర్చ!

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ట్రైలర్ విడుదలైనప్పటి నుంచీ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రంలో రాణి కైకేయి పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటి లారా దత్తా తొలి లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. త్రేత యుగంలో సాగిన పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో, లారా దత్తా ధరించిన మోడ్రన్ డిజైనర్ బ్లౌజ్, స్టైలిష్ హెయిర్‌స్టైల్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. త్రేత యుగ కాలానికి తగినట్లుగా కాకుండా, ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా నీట్‌గా కుట్టిన డిజైనర్ బ్లౌజ్, స్ట్రెట్ హెయిర్, సెలూన్ స్టైల్ హెయిర్‌స్టైల్‌తో లారా కనిపించడంపై విమర్శలు వస్తున్నాయి. త్రేత యుగంలో ప్లెయిన్ రా సిల్క్ చీరలు, హెవీ స్టోన్ ఎంబ్రాయిడరీ, కాంట్రాస్ట్ బ్లౌజ్‌లు ఎవరూ డిజైన్ చేసేవారు? అంటూ కొందరూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక లారా దత్తా లుక్ చూస్తుంటే రామాయణంలా కాకుండా, ఏవో ఏక్తా కపూర్ టీవీ సీరియల్ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా ఉందని మరికొందరు కామెంట్ చేశారు. ఇక సినిమా మేకర్స్ తీసుకున్న ఈ సృజనాత్మక స్వేచ్ఛ, కాస్ట్యూమ్ డిజైన్ పై వస్తున్న విమర్శలపై చిత్ర యూనిట్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి! మహర్షి వాల్మీకి రామాయణం, తులసీదాస్ రామచరితమానస్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా, నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రణబీర్ కపూర్, యశ్, సాయి పల్లవి, రవి దూబే, అరుణ్ గోవిల్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా 2026 దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# అభిమానులకు అప్‌డేట్..
# కార్తీ 'సర్దార్ 2' టీజర్ లాంచ్‌కి టైం ఫిక్స్!

కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా సీక్వెల్ చిత్రం 'సర్దార్ 2'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో గ్లామరస్ బ్యూటీ మాళవిక మోహనన్ కథానాయకిగా నటిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా, ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఎప్పటికప్పుడు ఆసక్తికరమైన అప్‌డేట్స్ ఇస్తూ ప్రేక్షకుల్లో హైప్ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ ట్రీట్ రాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ క్రమంలోనే హీరో కార్తీ తాజాగా ఒక పవర్-ప్యాక్డ్ కొత్త పోస్టర్‌ను తన సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పారు. 'సర్దార్ 2' సినిమా టీజర్‌ను నేడు శుక్రవారం సాయంత్రం సరిగ్గా 7 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ఆయన కన్ఫర్మ్ చేశారు. దీంతో కోలీవుడ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని కార్తీ అభిమానులు ఈ హై-వోల్టేజ్ టీజర్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటి పార్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ కావడంతో, ఈ సీక్వెల్‌పై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈ చిత్రంలో టాలెంటెడ్ నటుడు ఎస్.జె. సూర్య పవర్‌ఫుల్ విలన్ పాత్రలో నటిస్తుండటం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. ఇక మొదటి భాగానికి అద్భుతమైన నేపథ్య సంగీతం అందించిన సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సీఎస్, ఈసారి కూడా తన మ్యూజిక్‌తో అదరగొట్టడానికి సిద్ధమయ్యారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ఈ సినిమాను సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా అత్యంత గ్రాండ్‌గా పాన్ ఇండియా లెవెల్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నేడు రాబోతున్న టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను రెట్టింపు చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.





## ఎంఎస్ రాజు 'అగాధ' ట్రైలర్‌కు డేట్ ఫిక్స్..
## ఆధ్యాత్మిక థ్రిల్లర్‌పై అంచనాలు పెంచుతున్న మేకర్స్!

సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎంఎస్ రాజు మరోసారి దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'అగాధ'. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన వివరాల ప్రకారం ఆగస్టు 3, 2026 మధ్యాహ్నం 12 గంటలకు 'అగాధ' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ ద్వారా సినిమా కథ, ఆధ్యాత్మిక నేపథ్యం, మిస్టరీ ఎలిమెంట్స్‌పై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ట్రైలర్ ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ నూరా బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కెఆర్ సమర్పిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ఎంఎస్ రాజు స్వయంగా నిర్వహించడం విశేషం. తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించిన ఆయన, ఈసారి విభిన్నమైన ఆధ్యాత్మిక థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయా రాణి రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని చిత్రబృందం చెబుతోంది. భారీ స్థాయిలో రూపొందిన 'అగాధ' చిత్రం ఆగస్టు 14, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుండటంతో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ట్రైలర్ విడుదల అనంతరం మరింత దూకుడుగా ప్రమోషన్స్ నిర్వహించనుంది. మిస్టరీ, ఆధ్యాత్మికత, థ్రిల్లింగ్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన ఈ చిత్రం ఎంఎస్ రాజుకు దర్శకుడిగా మరో విజయాన్ని అందిస్తుందా అనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది.

# షూటింగ్‌లో రష్మిక మందన్నాకు గాయం.. వైద్యుల సూచనలు ఇవే..!

టాలీవుడ్‌ను గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే పలువురు హీరోలు అనుకోకుండా ఆస్పత్రి పాలవ్వగా.. స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా సైతం గాయపడింది. 'మైసా', 'రణబాలి' చిత్రాలతో బిజీగా ఉన్న రష్మిక షూటింగ్‌లో యాక్షన్, నృత్య సన్నివేశాలు తెరకెస్తుండగా తీవ్రంగా గాయపడింది. సత్వరం చికిత్స అందించి.. ఆమెకు పూర్తిగా ఆరు వారాలు విశ్రాంతి సూచించారు డాక్టర్లు. దాంతో, తెలుగింటి కోడలు కొన్ని వారాలు షూటింగ్‌కు దూరం కానుంది. 'గీతగోవిందం', 'పుష్ప', 'గర్ల్‌ఫ్రెండ్' ఫేమ్ రష్మిక మందన్నా షూటింగ్ సమయంలో గాయపడింది. మైసా, రణబాలి చిత్రాల కోసం కష్టమైన యాక్షన్, నృత్య సన్నివేశాలు తీస్తుండగా రష్మిక గాయపడింది. దాంతో, వెంటనే ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లారు. రష్మికను పరీక్షించిన వైద్యులు గాయం తీవ్రత పెద్దదేనని, కనీసం ఆరువారాలు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.




## 'బట్వారా 1947' పోస్టర్ వైరల్..
### కనికా కపూర్‌ను చూసి కియారా అద్వానీ అనుకున్న నెటిజన్లు!

బాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 'బట్వారా 1947' సినిమా విడుదలకు ముందే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సన్నీ డియోల్ ప్రధాన పాత్ర పోషిస్తుండగా, ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన ఓ క్యారెక్టర్ పోస్టర్ ఇప్పుడు నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నటి కనికా కపూర్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫ్లోరల్ సూట్, లైట్ బ్రౌన్ దుపట్టాతో ఎలాంటి గ్లామర్ హంగులు లేకుండా సింపుల్ లుక్‌లో కనిపించిన కనికాను చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అయ్యారు. పోస్టర్‌లో ఆమె రూపం బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీని పోలి ఉండటంతో సోషల్ మీడియాలో పోలికలపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. "ఇది కనికా కపూర్ కాదు.. కియారా అద్వానీయే కదా?", "పోస్టర్‌లో కియారా పేరు ఎందుకు లేదు?", "ఏఐతో పోస్టర్ డిజైన్ చేశారా?" అంటూ పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం లైటింగ్, మేకప్, ఫోటో ఎడిటింగ్ కారణంగానే ఈ పోలికలు వచ్చాయని అభిప్రాయపడుతున్నారు. ఈ పోస్టర్ వైరల్ కావడంతో కనికా కపూర్ కూడా సరదాగా స్పందించారు. సోషల్ మీడియాలో తనను కియారా అద్వానీతో పోలుస్తూ వచ్చిన ఓ కామెంట్‌కు ఆమె నవ్వుతున్న ఎమోజీతో రిప్లై ఇచ్చారు. దీంతో ఈ చర్చకు మరింత ఊపు వచ్చింది. అయితే కనికా కపూర్ ఇతర ఫొటోలను పరిశీలిస్తే ఆమెకు కియారా అద్వానీతో పెద్దగా పోలికలు కనిపించవని అభిమానులు చెబుతున్నారు. ఈ ఒక్క పోస్టర్‌లో మాత్రమే కెమెరా యాంగిల్, లైటింగ్, మేకప్ కారణంగా ఇద్దరి రూపాల్లో సారూప్యత కనిపించిందని అభిప్రాయపడుతున్నారు. ఢిల్లీకి చెందిన కనికా కపూర్ 'బట్వారా 1947' చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. అంతకుముందు 'ఏక్ దుజే కే వాస్తే 2' వంటి టెలివిజన్ సీరియల్స్, పలు వెబ్ సిరీస్‌లు, మోడలింగ్ రంగంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. పలు బ్యూటీ పేజెంట్లలో విజేతగా నిలిచిన ఆమె చిన్నప్పటి నుంచే నటిగా రాణించాలని కలలు కనగా, ఇప్పుడు భారీ బాలీవుడ్ ప్రాజెక్ట్‌తో సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,